# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 26, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## బండి సంజయ్ పర్యటనతో బిజెపి శ్రేణుల్లో నూతనోత్సాహం



2లో..

## గోదావరిఖనిలో మెడికల్

# మాఫియా

- సర్జరీ చేసి కడుపులో కత్తెర మర్చిపోతారు
- సోకాల్డ్ వైద్యులు చక్రాలు తిప్పారు
- నామమాత్రపు నష్టపరిహారంతో సరిపెట్టారు
- ఇంత జరుగుతున్నా అధికారుల పర్యవేక్షణ కరువు

2 లో..





**గోదావరిఖని, ప్రభాతవార్త:** పవిత్రమైన వైద్య వృత్తిని ఇక్కడి డాక్టర్లు వ్యాపారం చేస్తున్నారు. కేవలం కొద్ది మంది డాక్టర్లు మాత్రమే ఇక్కడ తిష్టవేసి ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన వీరు ప్రజలకు ప్రాణ సంకటంగా తయారవుతున్నారు. వీరు వృత్తిలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. వీరి నిర్లక్ష్యం ఫలితంగా అనేక మంది నిండు ప్రాణాలు సైతం కోల్పోయిన సందర్భాలున్నాయి. తాజాగా ఇక్కడి మార్కండేయకాలనీలో ఒక స్త్రీ వైద్య నిపుణురాలు చేసిన నిర్వాకం వల్ల ఒక మాతృమూర్తి గత ఆరు సంవత్సరాల కాలంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంది.

## బయట దొంగల పనే..

# కొండగట్టు చోరీపై ప్రాథమిక ఆధారాలు



- అంతర్రాష్ట్ర దొంగల ముఠాపై అనుమానాలు
- పొరుగు రాష్ట్రాలకు వెళ్ళిన పోలీస్ బృందాలు
- ఆలయ నైట్ వాచ్‌మెన్ సస్పెండ్
- ఇద్దరు ఆలయ ఉద్యోగులు, 6 గురు హోంగార్డులకు మెమోలు జారీ చేసిన కొండగట్టు ఆలయ ఈవో



2వ పేజీలో...

**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్రంలోనే కలకలం సృష్టించిన జగిత్యాల జిల్లా మల్యాల మండల పరిధిలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన దోపిడి ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఆగంతకులకు పట్టుకునేందుకు మల్యాల సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో 12 పోలీస్ బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఆలయ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా గురువారం అర్ధరాత్రి ముగ్గురు భక్తుల ముసుగులో ఆలయం వెనుక భాగం తలుపులు బద్దలు కొట్టి ఆలయంలోని గర్భగుడిలో ప్రవేశించి స్వామివారికి చెందిన విలువైన 15 కిలోల వెండి అభరణాలను దోచుకెళ్లిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

## బడ్జెట్ హోటల్ అవసరాలకు

# సౌరవిద్యుత్ వాడేలా నిర్మాణం చేపట్టాలి

**రాష్ట్ర పంచాయితీరాజ్ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల బడ్జెట్ హోటల్‌కు సౌర విద్యుత్‌ను మాత్రమే వినియోగించుకునేల నిర్మించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా సూచించారు.

2వ పేజీలో...



# పట్టణ అభివృద్ధి ప్రథమ లక్ష్యం

- ప్రతి వార్డులో మౌలిక సదుపాయాలకు కృషి
- స్వచ్ఛ హరిత లక్ష్యంగా జగిత్యాల

2 లో..



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పట్టణ అభివృద్ధే ప్రథమ లక్ష్యంగా,మౌలిక సదుపాయాలతో పాటు హరిత జగిత్యాలనే ధ్యేయంగా 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను రూపొందించినట్లు జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## బయట దొంగల పనే..
# కొండగట్టు చోరీపై ప్రాథమిక ఆధారాలు

మొదటి పేజీ తరువాయి...

ఈ సంఘటన అనంతరం ఆగంతకుల దృశ్యాలను పోలీసులు సేకరించారు. కాగా దుండగులు కాషాయం శాలువాలను వేసుకుని సెక్యూరిటి సిబ్బంది వలే నటిస్తూ ఆలయంలోకి ప్రవేశించిన దృశ్యాలు సిసి కెమెరాలలో చిక్కాయి. దీంతో వారు కొన్ని రోజులుగా కొండపైనే రెక్కి నిర్వహించి పక్క స్కెచ్ వేసి ఈ దోపిడికి పాల్పడ్డట్లు అంచనాకు వచ్చారు. కాగా దుండగులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు పోలీసు బృందాలు తెలంగాణ సరిహద్దు మహారాష్ట్రతో పాటు కర్ణాటక ప్రాంతాలకు పోలీస్ బృందాలు తరలి వెళ్ళినట్లు తెలిసింది. దొంగతనానికి పాల్పడింది. అంతర్రాష్ట్ర ముఠాగానే భావించిన పోలీసులు ఈ మేరకు కొండగట్టులో ఒక రోజు ముందు సంఘటన జరిగిన తర్వాత సంబంధించిన వివిధ టెలికం కంపెనీల సెల్ సిగ్నల్స్,కాల్ డాటా సిడిఆర్, డ్రం సిడిఆర్ ఆధారంగా విచారణ వేగవంతం చేశారు. రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన కొండగట్టు ఆలయంలో దోపిడి ఘటనపై ప్రభుత్వం కూడా సీరియస్ గా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల 15న సిఎం కేసీఆర్ కూడా కొండగట్టుకు వచ్చిన నేపథ్యంలో కొండగట్టులో జరిగిన ఈ దోపిడిపై ప్రభుత్వం ఆరా తీస్తున్నట్లు కూడా సమాచారం. దోపిడి ముఠా కదలికలను ఎప్పటికప్పుడు పోలీసులు అన్వేషిస్తూ, వారిని రెండు రోజుల్లోపు పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.



### కొండగట్టు ఆలయ వాచ్‌మెన్ సస్పెండ్
### ఇద్దరు ఉద్యోగులకు మెమోలు
### హోంగార్డులకు మెమోలు జారీ చేసిన ఆలయ ఈవో

ఆలయంలో జరిగిన దోపిడి ఘటన నేపథ్యంలో ఆలయ ఈవో వెంకటేష్ శనివారం శాఖ పరమైన చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు ఆలయ నైట్ వాచ్‌మెన్ శంకర్‌ని సస్పెండ్ చేసినట్లు ఈవో వెంకటేష్ తెలిపారు. అంతేకాకుండా ఘటన జరిగిన రోజు విధులు నిర్వహిస్తున్న హుండీ కీపర్ చంద్రమౌళితో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ యాదగిరిని వివరణ కోరుతూ మెమోలు కూడా జారీ చేశారు. కాగా ఆలయంలో సెక్యూరిటి నిర్వహిస్తున్న నలుగురు హోంగార్డులకు కూడా ఈవో మెమోలు జరిచేసి సంబంధిత వారిపై విచారణ చేపట్టి కొండగట్టు ఆలయానికి పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసినకై ఆలయానికి అదనంగా పోలీస్ సాయుధ బలగాలను కేటాయించాలని కోరుతూ ఆలయ ఈవో వెంకటేష్ ఈ మేరకు జగిత్యాల జిల్లా ఎస్‌పికి లేఖ రాశారు.

# పట్టణ అభివృద్ధే ప్రథమ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...





మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం చైర్మన్ గోలి శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పాల్గొన్నారు.ఈ సమావేశంలో పురపాలక సంఘం జగిత్యాల బడ్జెట్ 2023-24 ఆర్థిక సంవత్సరమునకు గాను రూ.60.17 కోట్ల బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదించడం జరిగింది.పట్టణమును హరిత జగిత్యాల లక్ష్యంగా గ్రీన్ బడ్జెట్‌కు బడ్జెట్ యందు 10 శాతం నిధులు రూ.2.54 కోట్లు కేటాయించడం జరిగింది.ప్రస్తుత పట్టణ ప్రజారోగ్య రీత్యా పారిశుధ్య నిర్వహణకు రూ.2.82 కోట్లు కేటాయించడం జరిగింది.ప్రజల మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనుల నిమిత్తం,విలీన గ్రామాల అభివృద్ధి,వెనుకబడిన తరగతుల,మైనార్టీల,మురికి వాడల ప్రాముఖ్యం కలిగిన వార్డుల అభివృద్ధి,పార్కులు,ఆట స్థలాలు,పబ్లిక్ టాయిలెట్స్,ఓపెన్ జిమ్‌లు,స్ట్రీట్ వెండర్ జోన్స్ ఆధునిక జంతు వధశాలల నిర్మాణం,శాస్త్రీయమైన పద్ధతిలో డంపింగ్ యార్డులు,ఘణ-ద్రవ వ్యర్థాల నిర్వాహణ,మొదలగు వాటికి రూ.4.85 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష మాట్లాడుతూ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా త్వరితగతిన పూర్తి చేయుటకు ఆదేశించారు.జగిత్యాల మున్సిపాలిటీ ఆస్థి పన్ను వసూలులో వెనుకబడి ఉన్నందున గౌరవ కౌన్సిలర్లు,ప్రజల భాగస్వామ్యంతో 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి జగిత్యాల పట్టణమును అభివృద్ధి చేసే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయుటకు ఆదేశించారు.కుక్కల బెడదను నివారించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగింది.దాని ప్రకారం తగు చర్యలు తీసుకొనుటకు ప్రత్యేకంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగింది.జగిత్యాల పట్టణంలో నీరు పేదలకు 2బిఎచ్‌కె నిమిత్తం ఆన్లైన్ యందు ధరఖాస్తు చేసిన వారిలో 3355 మంది అర్హులుగా గుర్తించడం జరిగింది.మార్చి మాసంలో పట్టణంలోని అన్ని వార్డుల యందు వార్డు సభలు నిర్వహించి అందులో అర్హులు,అనర్హుల జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలియజేసినారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేకంగా పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వీటి ద్వారా పట్టణ భివృద్ధికి,పారిశుధ్యమునకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ ద్వారా జగిత్యాల పట్టణంలోని అర్హులైన 17259 మంది లబ్దిదారులకు సంవత్సరానికి రూ.43.35 కోట్లు వారి బ్యాంక్ ఖాతా యందు జమచేయడం జరుగుతుందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాల పట్టణంలోని నూకపెల్లి 4520 2బిఎచ్‌కె మంజూరు చేయడం జరిగింది.నిరుపేదలకు 2బిఎచ్‌కె మంజూరు నిమిత్తం ఆన్లైన్ యందు ధరఖాస్తు కోరగా అందులో 3355 మంది అర్హులుగా గుర్తించడం జరిగింది.మార్చి మాసంలో పట్టణంలోని అన్ని వార్డుల యందు వార్డు సభలు నిర్వహించి అందులో అర్హులు,అనర్హులు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు.అనర్హులుగా ప్రకటించిన వారిలో ఎవరైనా అర్హులుగా ఉన్నట్లయితే అట్టి ధరఖాస్తులని పునఃపరిశీలించడం జరుగుతున్నదని తెలియజేశారు.ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,కమిషనర్ బి.నరేష్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రాజేశ్వర్,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పాలనలో విఫలమైన తెలంగాణ ప్రభుత్వం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేక నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బ ందులకు గురవుతున్నారని, పాలనా పరంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు మహబూబ్ నగర్ పార్లమెంటు ప్రబారి వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు.శనివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శక్తి కేంద్రంలో గల 165,166,167 గల బూత్‌లలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.రాజ్యాంగ, మహిళా, రైతు,ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అమలు చేసి అందరినీ ఇబ్బందుల పాలు చేస్తున్నారని, ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేకపోయారని ఆయన అన్నారు. యువకులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారని, పేద వారికి రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులకు పెన్షన్లు, డబల్ బెడ్ రూం ఇళ్ళు, 3 ఎకరాల స్థల ం అన్నీ అంది ద్రాక్షగా మారాయని అన్నారు.రైతులకు రైతు బంధు ఇవ్వకుండా, రుణమాఫీలు చేయకుండా వారిని మోసం చేస్తున్నారని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, దళిత బంధు పేర మరోమారు ప్రజలను మోసం చేయడానికి సిద్ధమయ్యారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నారని, అంతే కాకుండా పక్క దేశం పాకిస్థాన్ కూడా ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని , శత్రుదేశ ప్రజలు కూడా కోరుకునే శక్తివంతమైన నాయకత్వం మోడీదే నని ఆయన అన్నారు.

# బండి సంజయ్ పర్యటనతో బిజెపి శ్రేణుల్లో నూతనోత్సాహం

**- విజయవంతమైన సునీల్‌రెడ్డి ప్రజాచైతన్య యాత్ర**





మొదటి పేజీ తరువాయి...

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ జెండా ఎగురవేయటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బిజెపి పార్టీ నాయకత్వం ఆదేశం మేరకు బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి ప్రజాచైతన్య యాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహించగా కాటారంలో జరిగిన ముగింపు సభకు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మంథని నియోజకవర్గంలో పర్యటించి కార్యకర్తలకు దిశనిర్దేశం చేయటంతో బిజెపి శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. మంథని నియోజకవర్గం సమస్యల సాధన కోసం ప్రజల్లో చైతన్యం తీసుకరావటానికి బిజెపి రాష్రస్ట నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి నియోజకవర్గలోని మహాదేవపవూర్, మహాముత్తారం, పలిమెల, మల్హార్, కాటారం మండలాల్లోని ప్రతి గ్రామాన్ని ప్రజాచైతన్య యాత్రలో భాగంగా తిరుగుతూ ప్రతి ఇంటికి వెలుతూ బిజెపి గుర్తును పరిచయం చేశారు. అదేవిధంగా వారి సమస్యలపై పోరాటం చేయటానికి నేనున్నాని వారికి ధీమాను సునీల్‌రెడ్డి కల్పించారు. ఆయా మండలాల్లో ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లే ప్రయత్నం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు మద్దతు ఇచ్చి ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే మంథని నియోజకవర్గమును అభివృద్ధికి మారుపేరుగా చూపెడుతానని ప్రజలకు ఆయన వివరించారు. కాగా సునీల్‌రెడ్డి చేపట్టిన ప్రజాచైతన్యయాత్రకు ప్రజల నుండి మంచిస్పందన లభించింది. అదేవిధంగా ప్రజాచైతన్యయాత్ర ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జాతీయ కార్యదర్శి వివేక్ వెంకటస్వామి హజరుకావటంతో పాటు బండి సంజయ్ ప్రసంగంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. భారతీయ జనతాపార్టీ కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొటంతో కార్యకర్తలకు బూత్‌వారీగా ఏవిధంగా ఉండాలో అధికార పార్టీని ఏవిధంగా ఎదుర్కొనాలో ఆయన వారికి దిశనిర్ధేశం చేశాడు. దీనితో నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు నూతనోత్సాహంతో ముందుకు సాగనున్నారు. ఇదిలా ఉండగా చందుపట్ల సునీల్‌రెడ్డి మంథని నియోజకవర్గంలో ప్రజాచైతన్యయాత్ర తో ప్రజల్లో చొచ్చుకపోయాడని రానున్న ఎన్నికల్లో మంథని గడ్డపైన బిజెపిజెండా ఎగురటం ఖాయమని బండి సంజయ్ దీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా సునీల్‌రెడ్డిని ఆయన అభినందించారు. స్వయంగా రాష్ట్ర అద్యక్షుడే మంథని నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయనున్నామని చెప్పటంతో కార్యకర్తల్లో మరింత జోష్ పెరిగింది.

# గోదావరిఖనిలో మెడికల్ మాఫియా

మొదటి పేజీ తరువాయి...

అనేక మంది డాక్టర్లను సంప్రదించింది. చివరకి ఆమె అదృష్టమో లేక మరి దైవం ఆ తల్లి కంట తడిని చూసి కరుణించిందో మొత్తానికి అమ్మ మీకు ఆపరేషన్ జరిగినప్పుడు కడుపులో కత్తెర మరిచిపోయారని తెలిపింది. ఆ డాక్టర్ పూర్తి స్థాయిలో నిర్ధారించాకనే అసలు విషయం బయట పెట్టారు. ఈ విషయం విన్న బాధిత కుటుంబంలో కోపాగ్ని చెలరేగింది. కానీ ఏమి చేసేది లేక దుఖాన్ని దిగమింగుకున్నారు. ముందు ఆ మాతృమూర్తి బాధను నిలిపివేసే ప్రయత్నం చేశారు. తిరిగి గోదావరిఖని నుంచి హైదరాబాద్ వెళ్లి ఒక పెద్ద డాక్టర్‌ను సంప్రదించి ఆ యువతికి తిరిగి ఆపరేషన్ చేయించి ఆ కత్తెర బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ క్రమంలో సోకాల్డ్ పనేరు పోయిన డాక్టర్లు ముందుండి అన్నింటికి బాధ్యతారహితంగా వ్యవహరించిన డాక్టర్‌కు అన్ని రకాల సహకరించి కథ సుఖాంతం చేశారు. నామమాత్రపు నష్టపరిహారం చెల్లించడం కోసం అగ్రిమెంట్ లేని ఒప్పందం చేసినట్లు తెలిసింది. ఇదంతా వింటుంటే నిజమేనా అనిపిస్తుంది. ఒయటి ప్రపంచంలో ఇంత నిర్లక్ష్యం జరిగిన ఉధంతాలు అరుదుగా ఉంటాయి. గోదావరిఖనిలో ఇలాంటి అనేక సంఘటనలు, అనేక రకాలుగా జరుగుతూనే ఉంటాయి. ఎందుకంటే ఇక్కడి డాక్టర్లు ప్రాముఖ్యత, ప్రాధాన్యత కేవలం డబ్బులకే ఇస్తారు. కొంత మందికి అయితే వృత్తికి సంబంధించిన కనీస విలువలు కూడా కనిపించవు. ఏదైనా వైద్యో నారాయణ అన్నారు. కదా ఇక మీదనైన ఆ కనీసం అలా వ్యవహరిస్తారని భావిస్తున్నాం.

# పదేళ్ళు పూర్తి చేసుకున్న వావిలాల నేతాజీ స్కౌట్ ట్రూప్



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ రాజకీయేతర స్వచ్ఛంధ సంస్థ. ఇది విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఉత్తమ పౌరసత్వ లక్షణాలు పెంపొందించడానికి ఏర్పాటు చేయబడిన సంస్థ అని వావిలాల స్కౌట్ మాస్టర్ అడిగొప్పుల సదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంస్థ 1950 నవంబర్ 7వ తేదిన జవహర్ లాల్ నెహ్రూ, బాబూ జగ్జీవన్ రామ్, కుంజ్రూ మొదలైన జాతీయ నాయకుల చేత ప్రారంభించ బడింది. జాతీయ స్థాయిలో రాష్ట్రపతి, రాష్ట్ర స్థాయిలో గవర్నర్ జిల్లా స్థాయిలో కలెక్టర్ ఈ సంస్థకు అధ్యక్షులుగా ఉంటారు. దీని ప్రధాన కార్యాలయం న్యూఢీల్లిలోని ఇంద్రప్రస్థ ఎస్టేట్‌లో ఉంది. దీనికి కార్యక్రమాలు అన్ని రాష్ట్రాలలో జిల్లాల వారీగా నిర్వహించబడుతాయి. కరీంనగర్ జిల్లా అసోసియేషన్ లో సభ్యుడైన అడిగొప్పుల సదయ్య 25న జిల్లా ప్రధానోపాధ్యాయులు వావిలాలలో నేతాజీ స్కౌట్ ట్రూప్ పేరుతో యూనిట్ ప్రారంభించారు. ఈనెల 24వ తారీఖ్‌తో పది సంవత్సరాలు పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ పది సంవత్సరాలకాలంలో సదయ్య ఈ యూనిట్ ద్వారా ఎన్నో సామాజిక అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, స్కౌటింగ్ కార్యక్రమాలు చేయడం జరిగింది. స్కౌట్ మాస్టర్‌గా అడిగొప్పుల సదయ్య 2007లో బేసిక్ శిక్షణ పొంది 2013 లో అడ్వాన్స్ శిక్షణ, 2019 లో హిమాలయ ఉడ్ బ్యాడ్జ్ శిక్షణ, 2020 లో ప్రి అడల్ట్ లీడర్ ట్రైనర్ శిక్షణ పొంది, కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ (స్కౌట్ విభాగం) గా వ్యవహరిస్తున్నారు. నేతాజీ స్కౌట్ ట్రూప్ విద్యార్థులు ఎన్నో స్థానిక, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్యాంపులలో పాల్గొని, ఎన్నో అవార్డులు, ధ్రువపత్రాలు పొందడం జరిగింది. నేతాజీ స్కౌట్ ట్రూప్ ద్వారా ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలు వరుసగా 25 న నేతాజీ స్కౌట్ ట్రూప్ ప్రారంభం. స్కౌట్ ట్రూప్ కార్యక్రమాలను మూడు రకాలుగా విభజించారు. సామాజిక ఉపయోగ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, స్కౌటింగ్ కార్యక్రమాలు, సామాజికోపయోగ కార్యక్రమాలు, 2013 నుండి ప్రతి సంవత్సరం వావిలాల గ్రామంలో పాన్ గుట్కా, మద్యపానం, గంజాయి, డ్రగ్స్ వంటి అంశాలపై అవగాహన ర్యాలీలు చేయడం జరుగుతుందని స్కౌట్ మాస్టర్ అడిగొప్పుల సదయ్య తెలిపారు.

## కొండగట్టులో భక్తురాలు పోగొట్టుకున్న చేతి పర్సును అప్పగించిన పోలీసులు

మల్యాల, ప్రభాత వార్త:



కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు శనివారం శ్రీ స్వామివారి దర్శనంకు వచ్చిన భద్రాచలం జిల్లా కొత్తగూడెం కు చెందిన భక్తురాలు బాసంశెట్టి వెంకటలక్ష్మి తన భర్త రామ్‌మోహన్ రావుతో కలిసి కొండగట్టుకు వచ్చి దర్శించుకున్న అనంతరం ఆలయ పరిసరాల్లో గాలించి భక్తురాలు పొగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకుని వెంటనే సదరు భక్తురాలికి అందజేశారు. భక్తురాలు హ్యాండ్ బ్యాగ్‌లో రెండు తులాల బంగారు చంద్రహారంతో పాటు నగదు రూ. 7311 ఉండగా, పోలీసులు అట్టి పర్సును అందజేయడంతో భక్తురాలు వెంకటలక్ష్మి, రామ్ మోహన్ రావు ఆనందం వ్యక్తం చేశారు.

## కార్యదర్శి వ్యాఖ్యలను ఖండించిన పంచాయతీ పాలకవర్గం

### -- బదిలీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం

వీణవంక, ప్రభాత వార్త:



పంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జున్ వ్యాఖ్యలను చల్లూరు సర్పంచ్ పొదిల జ్యోతి రమేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం తీవ్రంగా ఖండిస్తూ అతినిని బదిలి చేయాలని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చల్లూరు గ్రామ పంచాయతీ ఆవరణలో విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ..... 45 రోజుల క్రితం విధుల్లో చేరిన అంధుడు మల్లిఖార్జున్ రావు కార్యదర్శి తను చేయాల్సిన పనులు చేయకుండా సోషల్ మీడియాలో తనకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం, మండలం చల్లూరు అతిపెద్ద పంచాయతీ చల్లూరు అభివృద్ధిలో మండల అధికారులు, పంచాయతీ పాలకవర్గం సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి చెందుతుందని, కానీ ఇప్పుడున్న కార్యదర్శి అంధుడు కావడంతో చేస్తున్న అభివృద్ధి పనులను చూడడం లేదు. మండలంలో ఉన్న ఏ కార్యదర్శికి లేని ఇబ్బంది, ఇతనికి ఎందుకని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డిపిఓ, ఎంపిడివో లు స్పందించి వెంటనే కార్యదర్శి బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బైరెడ్డి సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు జీవన్, అఖిల్, రవి, సదానందం, నాగేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన రాష్ట్ర చైర్మన్ శ్రీధర్ రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మల్యాల మండలం రామన్నపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం తెలంగాణ రాష్ట్ర విద్య సంక్షేమం వనరుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రేగుల శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆడిషనల్ కలెక్టర్ మంద మకరందంతో పాటు జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ రెహమాన్, డిప్యూటి ఈ మనోహార్ రావు, మండల విద్యాధికారి శ్రీనివాస్, తహాశీల్దార్ సుజాత, ఎంపిడివో వాసవి, గ్రామ సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు హజరుద్దీన్, విద్య కమిటి చైర్మన్ రవి పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపినీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే దాసరి ఆయురారోగ్యాలతో ఉండాలని, మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచి వారిని మంత్రిగా చూడాలని వారన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, సర్పంచులు గుండేటి మధు, పల్లె ఓదెలు యాదవ్, కన్వీనర్ డాక్టర్ సతీష్, నాయకులు ఆరెల్లి మొండయ్య, పోతుగంటి రాజు, మేడగోని శ్రీకాంత్ గౌడ్, ఓజ్జ శ్రీనివాస్, తీర్థాల కుమార్, బండారి ఐలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## బావిలో వ్యక్తి మృతి

రామగిరి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త



మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన మీర్జా మునీర్ బేగ్(42) అనే వ్యక్తి శనివారం ఉదయం మృతి చెందాడు. రామగిరి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన మీర్జా మునీర్ బేగ్ అనే వ్యక్తి హమాలీ చేసుకుంటూ జీవిస్తూ కుటుంభంను పోషించుకునేవారని, అయితే గతంలో కాలు విరగడంతో ఇంటివద్దనే ఉంటున్నాడని తెలిపారు. అయితే ఇతనికి కొంతకాలంగా మూర్ఛ, ఇతర అనారోగ్యాలతో పాటు ఉపాధి చేస్తే స్థితిలో లేకపోవడంతో ఆర్థికంగా బాధపడుతున్నాడని తెలిపారు. అదే విధంగా శనివారం తెల్లవారు కొడుకు ఆర్భస్ నిద్రలేచి చూసేసరికి తన తండ్రి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులకు తెలిపి అన్ని చోట్ల వేతకడంతో గ్రామా శివారులో గల పంచాయితీ బావిలో దూకి చనిపోయి కనిపించాడని దీంతో కుటుంభ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు రామగిరి పోలీసులు తెలిపారు.

## మళ్ళీ మొదలైన అక్రమ ఇసుక దందా

రామగిరి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త



రాగిరి మండలంలోని వివిధ గ్రామాల్లోకి అక్రమ ఇసుక దందా మొదలైంది. రామగిరి మండలం లోని సెంటీనరీకాలనీ, తదితర ప్రాంతా ల్లోకి అనుమతులు లేకుండా ట్రాక్టర్లో తరలిస్తున్నారు. అదే విధంగా ఇసుక అవసరం ఉన్న ప్రజల నుంచి అధిక మొత్తంను ఇసుకాసురులు దోచుకుంటు న్నారని, దీనికి సహకారిస్తున్న పలువురు దళారులకు, కింది స్థాయిలోని సిబ్బందికి నెలవారిగా మాముళ్లను ఇసుకాసురులు ముట్టజేపుత్తున్నారని, దీంతో ప్రభుత్వం ఆదాయం నిత్యం వేలల్లో పక్కదారి పడుతుందని ప్రజల్లోంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు ఏలాంటి కఠిన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఉరివేసుకొని సింగరేణి కార్మికుడు ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతనకాలనీలో నివాస ముండే సింగరేణి కార్మికుడు శ్రీరాముల వెంకటేశ్వర్లు (40) అనారోగ్య కారణాలతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ కళాధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 78 బ్లాక్ 1085 క్వార్టర్‌లో నివాసముండే వెంకటేశ్వర్లు 11ఎ గనిలో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడని, గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేటి ఆరోగ్య సదస్సును విజయవంతం చేయండి

### - ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు జయరాజు

కొత్తగూడెం, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యం సంక్షోభంలో పడిందని, చేతులారా కొనితెచ్చుకునే జబ్బులు కొన్ని అయితే, సామాజిక ఆర్థిక పరిస్థితుల వల్ల మరిన్ని వ్యాధులు వెంటాడుతున్నాయని, ప్రముఖ ప్రజాకవి, గాయకుడు, ప్రకృతికవి, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ జయరాజు తెలిపారు. నేడు కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఆరోగ్య సదస్సును విజయవంతం చేయాలని ఆయన విడుదల చేసిన ప్రెస్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సరైన ఆరోగ్యం అందించాలని బలమైన కాంక్షతో నేడు కొత్తగూడెంలో, ఆరోగ్య సదస్సును సింరగేణి ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. దీన్ని స్థానికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పశు సంరక్షణకు నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలి

రామగిరి,ఫిబ్రవరి25,(ప్రభాతవార్త)
మండలంలోని ఆయా గ్రామాల్లోని పశు యజమానులు పశుల సంరక్షణకు నట్టల నివారణ మందుల పంపిణీని వినియోగించుకోవాలని మండల పశుసంవర్ధకశాఖ, పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని కల్వచర్ల, లొక్కకేసారం గ్రామాల్లో శనివారం నట్టల నివారణ మందులను పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్ పంపిణీ చేపట్టారు. కాగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రెండు గ్రామాల సర్పంచులు గంట పద్మ, ఎండీ మంజూర్లు వేర్వేరుగా మందుల పంపిణీని ప్రారంభించారు. ఈసందర్భంగా



సర్పంచులు, పశు వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాల్లోని పశు యజమానులు పశుల సంరక్షణకు నట్టల నివారణ మందుల పంపిణీని సద్వినియోగం చేసుకో వాల న్నారు. పశుసంవర్ధకశాఖ సూచనలతో ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశంను పశు యజమా నులందరూ నట్టల నివారణ మందుల పంపిణీ సమయంలో వినియో గించు కొని పశువులను ఆరోగ్యంగా కాపాడుకో వాలన్నారు. ఈ వేర్వురుగా జరిగిన కార్యక్ర మంలో ఎంపిటీసి, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి, ఉప సర్పంచులు వేము కనుకయ్య, ఒదేలు, నారాయణ, మల్లికార్జున్, పలువురు పశుయ జమానులు శీలం రాజయ్య, సదయ్య, ఒదేలు, కనుకయ్య, తదితరులున్నారు.

కోరుట్ల వార్త

## పథకాలు సాధించిన రాధకు సన్మానం

రామగిరి,ఫిబ్రవరి25,(ప్రభాతవార్త)



మండలంలోని సింగరేణి సంస్థ ఉద్యోగి కాంటేవాడ బుగ్గాజి-సతీమణి రాధ (క్రీడాకారురాలు) నాలుగు పథకాలు సాధించింది. ఈక్రమంలో ఆర్జీ3 జీయం తస్నీరు వెంకటేశ్వరరావు శనివారం శాలువాతో సన్మానించి అభినందించారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సింగరేణి సంస్థ ఓసిపి1లో ఉద్యోగిగా కాంటేవాడ బుగ్గాజి సేఫ్టీ విభాగంలో పని చేస్తున్నాడు. ఈయన సతీమణి రాధ క్రీడాకారురాలు ఈనెల 16నా హర్యానాలో జరిగిన నేషనల్ మాస్టర్స్ అథెటిక్స్‌లో ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంది. ఈక్రమంలో కాంటేవాడ రాధ 400మీటర్ల రిలే పరుగు పందెంలో స్వర్ణ పథకంతో పాటు 1600, 200, 100రిలే పరుగు పందాల్లో తన ప్రతిభను కనబర్చి రజిత మొత్తం నాలుగు పథకాలను సాధించింది. విషయం తెలుసుకున్న ఆర్జీ3 జనరల్ మేనేజర్ తస్నీరు వెంకటేశ్వరరావు ఓసిపి1లో పని చేస్తున్న కాంటేవాడ బుగ్గాజి-సతీమణి రాధను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, డివైపిఎంలు ఎం.రవిందర్‌రెడ్డి, కాపూరి మారుతి, సీనియర్ పీఓ డి.నాగేశ్వర్‌రావు, ఆర్.రాజేశ్వరి, శ్యామల, రమ్య, తదితరులున్నారు.

## మార్చి 2న కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం లెక్కింపు

మల్యాల, (ప్రభాత వార్త):
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలోని వివిధ హుండీల ఆదాయాన్ని మార్చి 2న గురువారం లెక్కించినట్టు కొండగట్టు ఆలయ ఈవో టంకశాల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ స్వామివారి ఆలయంలో భక్తులు వివిధ కానుకల రూపేనా హుండీలలో సమర్పించుకున్న ఆదాయాన్ని అధికారుల సమక్షంలో లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

జమ్మికుంట, (ప్రభాత వార్త):



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశా లను జిల్లా విద్యాధి కారి జనార్ధన్ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థుల కొరకై తయారు చేసిన కరదీపికలు అందజేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహణ సందర్భంగా అందించే స్నాక్స్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... విద్యార్థులు కర దీపికలను చదివి పరీక్షలకు సమాయత్తం కావాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సబ్జెక్టుకు సంబంధించిన విషయాలన్నింటిని అడిగి తెలుసుకున్నారు. మంచి ఫలితాల సాధనలో కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు శుభాకాంక్షల వెల్లువ

మల్యాల, (ప్రభాత వార్త):



చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వివాహ వార్షికో త్సవం సంద ర్భంగా శని వారం మల్యాల మండలం నాయ కులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు పెద్ద ఎత్తున శుభా కాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రవిశంకర్ శనివారం మల్యాల మండలం పర్యటనలో భాగంగా మండల పరిషత్ చేరుకోగా, రవి శంకర్ అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలు సంఘాల నాయకులు ఆయనకు బొకేలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డితో పాటు మైనార్టీ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, యూత్ ఫోరం సభ్యులు కలిసి ఆయనకు వివాహ వార్షికోత్సవ కేక్ కత్తిరించి బొకేలను అందించి స్వీట్లు పంపిణీ చేశారు.

## కూతురు పుట్టిన రోజు సందర్భంగా పేదలకు అన్నదానం

జమ్మికుంట, (ప్రభాత వార్త):



అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో కూతరు పుట్టిన రోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి )లో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన రహీం తన కూతురు పుట్టిన రోజు పురస్కరించుకుని శివాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి పేద ప్రజలకు అన్నదానం చేశారు. తన కూతురి పుట్టిన రోజు సందర్భంగా పేద ప్రజలకు అన్నం పెట్టి తీర్చడం వారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నియంత పాలనను అంతం చేయాలి

### మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి

వెల్గటూర్,(ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలనను అంతం చేయాలని మాజీ పార్లమెంటు సభ్యులు,జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ వివేక్ వెంకటస్వామి అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌లో వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కెసిఆర్ ఎనిమిది ఏండ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని,అప్పుల తెలంగాణగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి,డబుల్ బెడ్రూం ఇండ్లు,నిరుద్యోగ భృతి,తదితర హామీలు గాలికి వదిలారని వివేక్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఎరువులు అందజే స్తున్నదని,గ్రామాల అభివృద్ధి నేరుగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో నెంబర్‌వన్ భారత ప్రధానిగా నరేంద్రమోదీ పేరు తెచ్చుకున్నారని,అవినీతి లేకుండా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. తెలంంగాణలో రాక్షస పాలన పోవాలంటే రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు.ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ,గాజుల మల్లేషం,కాదె సూర్యనారాయణ, గుంత సంతోష్,తంగళ్లపెల్లి చక్రపాణి,కొమ్ము రాంబాబు, న్యాతరి మల్లేషం,రాయిల్ల రాజు,గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

చిగురుమామిడి, (ప్రభాతవార్త)



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో శనివారం రోజున జరిగిన పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ప్రత్యేకంగా తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా శక్తి కేంద్రం కరీంనగర్ జిల్లా వెల్ఫేర్ కోఆర్డినేటర్ చిట్టంపల్లి శైలజ పాల్గొని మాట్లాడుతూ మోడల్ స్కూల్‌కు తమ పిల్లలను పంపే తల్లిదండ్రులు వారిపై ఎల్లప్పుడు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, వాళ్ళు వేసుకునే డ్రెస్సులు, చెప్పులు, హెయిర్ స్టైల్ తదితర విషయాల్ని గమనించాలని, వారి దైనందిన చర్యను జాగ్రత్తగా పరిశీలిస్తే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. అలాగే పిల్లల చెడు అలవాట్లను దూరం చేసి, వారితో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ అరుణ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఏరియా జీఎం

కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 25 - (ప్రభాతవార్త):
రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో గుడిపుడి అభిలాష్ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన అభిలాష్ మెమోరియల్ క్రికెట్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, కొత్తగూడెం ఎస్ఎస్‌వో రమణారెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# తెలంగాణలో అభివృద్ధి శూన్యం

**ఎన్నికల హామీలు ఉల్లంఘన ఎన్నికల ముందు అభివృద్ధికి హామీలు**

*జగిత్యాల,ప్రభాతవార్త :*

తెలంగాణలో అధికార బిఆర్ఎస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ప్రజలను మోసగిస్తూ పాలన చేస్తోందని ఎన్నికలు వస్తేనే సర్కారుకు అభివృద్ధి గుర్తుకొస్తుందని బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు అన్నారు. శనివారం స్థానిక అన్నపూర్ణ చౌరస్తాలో శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు ఠాకూర్ పవన్ సింగ్,కొండ్ర రవితేజల ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి భరోసా శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కుటుంబ



పాలనకు తెరలేపిందన్నారు. రాష్ట్రంలో ఇలావుంటే జగిత్యాలలో యావర్‌రోడ్డు విస్తరణ ఎన్నికల హామీకే పరిమితమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి అని నిరుద్యోగులను వంచించింద న్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణకై ఆయుష్మాన్ భారత్‌ను ప్రవేశపెడితే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో అమలుచేయడం లేదన్నారు. పట్టణ రోడ్లన్ని గుంతల మయమ య్యాయని సత్యనారాయణ రావు ఆరోపించారు. రాష్ట్రంలో స్థానికంగా బోలెడు సమస్యలు ఉన్నాయని ఇప్పుడు ఎన్నికల వేళ ప్రభుత్వం తిరిగి మోసగించేందుకు సిద్ధమ య్యింద న్నారు. స్థానిక నాయకులు పట్టణ సమస్యల పరిష్కారానికి ఇప్పటికైనా ముందుకు రావాలని సత్యనారాయన రావు కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యం, అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, వడాల తిరుపతి, పొన్నాల తిరుపతిరెడ్డి, వీరబత్తిని అనిల్, రాపర్తి రాజు, ఆముద రాజు, కొక్కిస సత్యయ్యగౌడ్, కాయితి శంకర్, రాజేష్ ముద్దం, ముద్దం రాము, జున్ను రాజేందర్, జున్ను సంతోష్, పోలింగ్ బూత్ అధ్యక్షులు చిట్ల అశోక్, సముద్రాల శ్రీనివాస్, ఆరుముళ్ల రాజ్‌కుమార్, బాశెట్టి దుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్‌కు ఎంపికైన మానస విద్యార్థులు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన సైనిక్ స్కూల్ అర్హత పరీక్షల్లో మానస స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ రజితా రావు పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆల్ ఇండియా స్థాయిలో సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ పరీక్ష జరిగిందని ఇందులో వేలాది మంది విద్యార్థులు సీటు కోసం గతనెల అర్హత పరీక్ష రాశారన్నారు. మానస స్కూల్ నుంచి మ్యాకల సుహాన్ (261/300), రాగిల్ల విశ్వతేజ (256/300) రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ఇది జగిత్యాల జిల్లాలో ప్రథజనం రజితారావు పేర్కొన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన మ్యాకల సుహాన్, రాగిల్ల విశ్వతే జలను ప్రిన్సిపల్ రజితారావు, డైరెక్టర్లు బి. శ్రీధర్‌రావు, బి. హరిచరన్ రావు, జె. మౌనిక రావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## వ్యాస రచన పోటీలలో గెలుపొంది బహుమతులు పొందిన అరాఫత్, రహమాన్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో అరాఫత్, రహమాన్ అనే విద్యార్థులు గెలుపొందగా విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ బహుమతులు ప్రదానం చేశారు. యువ కేంద్ర సంఘటనము కరీంనగర్ వారి ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన చిరుధాన్యం ప్రాముఖ్యత జంక్ ఫుడ్ వల్ల నష్టాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో మడిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అరాఫత్‌కి ప్రథమ బహుమతి, మహమ్మద్ రహమాన్‌కి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. బహుమతి గెలుచుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుజాత, వాలంటీర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ 44వ వార్డుకి చెందిన కోటగిరి రాజేశం, 36వ వార్డుకి చెందిన పులి కమల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ, కౌన్సిలర్ అడువాల జ్యోతిలక్ష్మణ్, నాయకులు మాజీ లైబ్రరీ డైరెక్టర్ సుధాకర్, పవన్, ప్రసాద్‌గౌడ్, గంగిపెల్లి వేణుమాధవ్, శ్రీనివాస్, పిస్కా రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి చికిత్సకు రూ.10 వేలు ఆర్థిక సహాయం

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరికొండ గ్రామానికి చెందిన గజ్జెల నరేష్, రజితలకు పాప జన్మించింది. పుట్టగానే ఊపిరితిత్తులు, గొంతులో వాపు సమస్య ఉండడం వల్ల జగిత్యాలలోని నైరుతి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే బుగ్గారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సుభాష్ హాస్పిటల్‌కు వెళ్లి తనవంతుగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వేముల సుభాష్ మాట్లాడుతూ చిన్నారి ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉందని, వారి కుటుంబం చాలా బీదవారు కనుక రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పందించి, ప్రభుత్వ పరంగా వారికి తక్షణమే సహాయం చేయాలని కోరారు. అదే విధంగా ఎవరైన సహాయం చేసే వాళ్ళు తక్షణమే చేస్తే పాపకు చికిత్స అందించే వీలు ఉంటుందని అన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవంలో చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన రామోజు రజిత-కృష్ణమాచారి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఉల్లంపల్లి గ్రామానికి చెందిన కొత్త కైలాసంలు సిద్దిపేట జిల్లా డీఎంఓ ఎండీ రియాజ్ సమక్షంలో శనివారం రోజున పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ప్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డిలు నూతన పాలక వర్గాన్ని అభినందించి సన్మానించారు. వైస్ చైర్మన్ రజిత, డైరెక్టర్ కైలాసంలు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రమాణస్వీకార మహోత్స వానికి చిగురుమామిడి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సభాస్థలి హుస్నాబాద్ మార్కెట్ యార్డుకు తరలివెళ్ళారు.

## చోరీ కేసులో నిందితుల అరెస్ట్

*ధర్మపురి, ప్రభాతవార్త :*



కొద్ది రోజుల క్రితం వెల్గటూర్‌లోని ఓ మద్యం షాపుతో పాటు ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో శివాలయంలో చోరీకి పాల్పడిన నిందితులను అరెస్టు చేసినట్లు జగిత్యాల డీఎస్పీ ప్రకాష్ తెలిపారు. చోరీకి సంబంధించిన వివరాలను పోలీస్ స్టేషన్‌లో సీఐ కోటేశ్వర్, ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం ఎస్ఐలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 21న రాత్రివేళలో వెల్గటూర్‌లోని ఓ వైన్స్ షాపులో పది మద్యం బాటిళ్లతో పాటు పదివేల రూపాయల నగదును ఎత్తుకెళ్లగా ఈ నెల 23న రాయపట్నంలో గల శివాలయంలో హుండీని పగులగొట్టి హుండీలోని నగదును ఎత్తుకెళ్లారు. ఇట్టి సంఘటనపై జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. శనివారం వెల్గటూర్ మండలం స్తంభంపల్లి శివారున రాష్ట్ర రహదారిపై పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా కరీంనగర్‌లోని రేకుర్తికి చెందిన మైసయ్య, జగిత్యాలకు చెందిన గంధం రమేష్‌లతో పాటు మరో మైనర్ బాలుడు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా రెండుచోట్ల చోరీకి పాల్పడింది వారేనని ఒప్పుకున్నారని తెలిపారు. అలాగే లక్షెట్టిపేటకు చెందిన పత్తి కనకయ్య అనే మరో నిందితుడు పారిపోయినట్లు డీఎస్పీ తెలిపారు. వీరి నుండి రెండు ద్విచక్ర వాహనాలు, 3వేల నగదుతో పాటు విస్కీ బాటిళ్లు, ఇనుప రాడ్డును స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. సదరు నిందితులపై గతంలో సైతం పలు పోలీస్ స్టేషన్లలో సుమారు 15 వరకు కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు కృషిచేసిన సీఐ కోటేశ్వర్, ఎస్ఐ కిరణ్ కుమార్‌తో పాటు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మిస్టర్ తెలంగాణ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టి షేక్ యాస్మిన్ బాషను కలెక్టరేట్‌లో మిస్టర్ తెలంగాణ సయ్యద్ షాహేబార్ మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సంద ర్భంగా కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు.



# మెటుపల్లి వార్త

## మల్లాపూర్ మండల ప్రీమియర్ లీగల్ అధ్యక్షుడిగా ప్రవీన్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలో త్వరలో ప్రారంభమయ్యే మండల ప్రీమియర్ లీగల్ అధ్యక్షుడిగా రేవేల్లి ప్రవీణ్(ముత్యంపేట)ని, ఉపాధ్యాక్షుడిగా రేవెల్లి ప్రవీన్(ముత్యంపేట), క్యాషియర్‌గా బండి స్వామి(మల్లాపూర్)ని క్రీడాకారుల సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ మండల ప్రీమియర్ లీగ్ విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడాకారులు ఆశ్విన్, రఫి, కిషోర్, మోతె రవి, గొల్కొండ ప్రవీణ్, సంజీవ్, పులూరి రాము, నరహరి, ఓనర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకు సేవ చేసే భాగ్యం కెసిఆర్‌కు ప్రసాదించాలి

### - శ్రీ వెంకటేశ్వర స్వామివారిని వేడుకున్న రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశ ప్రజానీకానికి అన్ని విధాలుగా సేవ చేసే భాగ్యాన్ని సిఎం కెసిఆర్‌కు ప్రసాదించాలని తిరుమల శ్రీవారిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేడుకున్నారు. శనివారం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఎమ్మెల్యే చందర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వలే భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో భారత దేశం నెంబర్ వన్‌గా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మాదిరిగానే దేశంలోని ప్రజానీకానికి సంక్షేమ పథకాలను అమలు చేసే శక్తిని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రసాదించాలని ఎమ్మెల్యే వెంకటేశ్వర స్వామివారిని వేడుకున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ భవాని నగర్‌కి చెందిన నస్పురి రాజు ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు తిరుమలయ్య, కౌన్సిలర్ బొడ్ల జగదీష్, కత్రోజ్ గిరి, బొంగోని పవన్,పిస్క రాజు, స్వర్ణకార సంఘం అధ్యక్షులు గంగాధర్,వేణు,లక్ష్మన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఆసరాగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### -బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పేదల ప్రజలకు అసరాగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అలాంటి సంక్షేమ పథకమే కళ్యాణలక్ష్మి పథకమని ఎమ్మెల్యే తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 93మంది లబ్దిదారులకు రూ.9లక్షల 31వేల 788ల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను ప్రజాప్రతినిధులతో కలిసి డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా డా.సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబా లకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్య నారాయణ, వైస్‌చైర్‌పర్సన్ చంద్ర శేఖర్ రావు, మెట్‌పల్లి మండలా ధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎంపిపి మారు సాయిరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 2024 లోక్ సభ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్లీనరీ సమావేశం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

2024 లోక్ సభ ఎన్నికలే లక్ష్యంగా దిశానిర్దేశంగా కాంగ్రెస్ ప్లీనరీ సమావేశం ఆయారాష్ట్రాల్లోని నియోజకవర్గాలను ప్రభావితం చేయునుందని సుప్రీంకోర్టు న్యాయవాది, కోరుట్ల కాంగ్రెస్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2018లో నిర్వహించిన కాంగ్రెస్ 84వ ప్లీనరి సమావేశానికి తనకు అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు అప్పటి ప్లీనరీ సమావేశంలో పాల్గొన్నానని, అలాగే 2023 కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశానికి కూడా ప్రత్యేక ఆహ్వానం అందిందని, కానీ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో విస్తృత పర్యటనలలో భాగంగా ప్లీనరీ సమావేశానికి హాజరు కాలేకపోతున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు న్యూమారేడుపాకలో ఉచిత మెగా వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రెమెడియేషన్ మేషర్స్ కింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా ప్రభావిత గ్రామం పెంచికల్‌పేట, న్యూ మారేడు పాక, వీర్లపల్లి, అల్లూరు గ్రామాల ప్రజలకు నేడు ఆదివారం ఉదయం 9గంటల నుంచి న్యూమారేడుపాక గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిఎం ఎ.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య సహాయం అందుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బంజారా నాయకులతో సమావేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఆదివారం నాడు శ్రీ సద్గురు సంత్ సేవా లాల్ జయంతి సందర్భంగా అధికారులు,బంజారా నాయకులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సద్గురు సంత్ సేవా లాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తు న్నామని, అధికారులు,బంజారా నాయకులు సమన్వయంతో పనిచేసి రేపటి జయంతిని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసివో,జెడ్పి సిఈవో రామానుజాచార్య,రాయికల్ ఎమ్మార్వో ఖయ్యూం నాయక్,దశరథ్ నాయక్,ఎమ్ సురేంధర్‌నాయక్,సర్పంచ్ నందు నాయక్,మహేష్ నాయక్,రమేష్ నాయక్,తిరుపతి నాయక్,డిటి వినయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్లీనరీలో సుజిత్‌రావు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ సమావేశాల్లో టిపిసిసి డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్‌రావు శనివారం పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ విధి విధానాలు, సిడబ్ల్యూసి కమిటి, రాజకీయ ఆంశాలు ప్లీనరీలో చర్చించనున్నట్లు తెలిపారు. ఏఐసిసి ప్లీనరీలో మొదటిసారి పాల్గొనడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు.

## వీణవంక మండల కేంద్రంలో ఘనంగా పాడి ఉదయనందన్ రెడ్డి జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో యుప్ టివి అధినేత ఉదయనందన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం నాయకులు మాట్లాడుతూ..... గ్రామాల్లోని ప్రజలు, ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థానాల్లో ఉండాలంటే అది చదువుతోనే సాధ్యమని పాడి బలంగా నమ్ముతారని, అందులో భాగంగానే 125 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించారు. దాన్ని కొనసాగిస్తూ 25 న పాడి ఉదయనందన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వరంగల్, కరీంనగర్ జిల్లాలో 4వ తరగతి నుండి 12 తరగతి చదువుతున్న పేద విద్యార్థుల కోసం ఐఐటి, జెఈఈ, నీట్ లాంటి అనేక పోటీ పరీక్షల్లో రాణించడానికి టురిటో ప్లాగ్షిప్ ఛాంపియన్‌షిప్ ఆన్‌లైన్ కోర్సుల ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. పాడి వరంగల్‌లో చదువుకోవడం అలాగే కరీంనగర్ లోని వీణవంక ఆయన సొంత గ్రామం కావడం వల్ల ఈ కార్యక్రమం ఇక్కడ మొదలుపెట్టడం జరుగుతుంది. ఉదయనందన్ రెడ్డి తాతగారైనా పాడి సుధాకర్ రెడ్డి, వారి గురువు జగన్‌మోహన్ రెడ్డి కి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దాసరపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, కో ఆప్షన్ హమీద్, సమ్మిరెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, కుమారస్వామి, రాకేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**- యువనేత బొంగోని ప్రశాంత్ ఆధ్వర్యంతో.....**

యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి జన్మదిన వేడుకలు యువనేత బొంగోని ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిగొప్పుల సాయితేజ, గట్టు సాయి కుమార్, చింతల అరవింద్, అజయ్, మహేష్, సిద్ధార్థ, మధు, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీ అమలు కాలేదు

### పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎన్నికల్లో గెలవడానికి మేనిఫెస్టోలో పెట్టిన రైతు రుణమాఫీ ని టిఆర్ఎస్ ప్రభుత్వం మాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు విజన్న నాల్గవ రోజు పాదయాత్రను ముప్పిరితోట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ ప్రజలు గ్రామాల్లో సమస్యలు చెబుతుంటే పెద్దపల్లి ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇచ్చి దళితులను కోటేశ్వరులను చేస్తానని వాగ్దానం చేసిన కేసీఆర్ ఓట్లు వేయించుకొని వాళ్ళను మోసం చేశాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్‌ను రద్దుచేసి ఎస్సీ, ఎస్సీ కాలనీలకు నిధులు ఇవ్వకుండా దళితులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి పెద్దపల్లి ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ధరణి పోర్టల్ ద్వారా భూములను క్రమబద్దీ కరిస్తామని చెప్ప రైతులను మోసం చేస్తున్నారని 24 గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడమే కానీ ఆరు నుంచి ఏడు గంటల దిద్దితే అందడం లేదని పొలాలు ఎండి పోతున్న పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల అసమర్థత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని ప్రజలు ఈ ప్రభుత్వాల తీరుపై విసిగిపోయారని రానున్న రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్ద దింపడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎలిగేడు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పాలకుల అసమర్థ తన వల్లనే పోలీస్ స్టేషన్ ఎలిగేడుకు రావడం లేదా అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, పెద్దపల్లి దేవరాజు, సర్పంచ్ అర్స నపల్లి వెంకటేశ్వరరావు,ఎలిగేడు ఉప సర్పంచ్ కె.వెంకటేశ్వరరావు,దుగ్యాల సంతోష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ నరహరి సుధాకర్‌రెడ్డి,చిలుక సతీష్,కోట లాల య్య, సందెవేళ తిరుపతి,పూరెల్ల మల్లేశం,ఉప్పం వెంకటేష్, శంకర్,బసంపల్లి కొండయ్య, చింత కుంట మనోహర్‌రావు,అమ్ముల రమేష్,గడ్డం అనిల్, అమ్ముల శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి, రామచంద్రరావు లతో పాటు మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఉద్యమకారుల సంక్షేమ మండలిని సత్వరమే ఏర్పాటు చేయాలి

### - టియుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేల మారుతి

*మంథని - ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే ఉద్యమ కారుల సంక్షేమ మండలిని ఏర్పాటు చేయాలని టియుఎఫ్ రా ష్ట్ర ఉపాధ్యక్షుడు, వర్ధిల్లు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి డిమాండ్ చేశారు. శనివారం మంథని పట్టణంలో తెలంగాణ సాధనలో భాగంగా తొలిదశ 1969 ఉద్యమంలో పోరాటి పోలీసుల లాఠీల దెబ్బలు తిన్న మంథని పట్టణానికి చెందిన దాహాగం సత్యనారాయణకు ఆయన వర్ధిల్లు తెలంగాణ పక్షాన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారిని ప్రభుత్వం గుర్తించి వారికి సంక్షేమ మండలి ద్వార అన్నివిధాలుగా ఆదుకోవాలన్నారు. అదేవిధంగా మార్చి 2 వ తేదీన మంథనిలో నియోజకవర్గ స్థాయి తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించబోతున్నామని దీనిని ఉద్యమకారులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శులు రామగుడు మారుతీరావు, మంథని విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తమట్టెల పంపిణి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామనికి చెందిన గర్జనపల్లి లక్ష్మణ్-రేవతి కూతురు అలేఖ్య వివాహనికి బిజెపి నాయకులు లగ్గిశెట్టి శ్రీనివాస్ చారి టెబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో శనివారం లగ్గిశెట్టి శ్రీనివాస్ పుస్తమట్టేలు, గాజులు, పట్టు చీర, అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, మాలోత్ లక్‌పతి, దేవేందర్ రెడ్డి,నరేష్, బండారి మహేష్, రాజేందర్, తిరుపతి,రాజు,గుండెల్లి వేణు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం సుద్దాల గ్రామంలో న్యూస్ కవరేజ్‌కి వెళ్ళిన వి సిక్స్ విలేకరి వాహనంపై టిఆర్ఎస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జేఐయేయు పెద్దపల్లి జిల్లా దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సిపిఐ రాజేశం అన్నారు. నిజాలను నిర్భయంగా చూపెడుతున్న జర్నలిస్టులపై దాడులు చేయడం పెరిగి పందల చర్య అన్నారు. వి సిక్స్ విలేకరిపై దాడులు చేసిన వారిని వెంటనే ఆరెస్టు చేయాలని చేయాలని రామగుండం సిపి రమా,రాజేశ్వరికి వినతి పత్రం ఇచ్చామన్నారు.

## పొదుపు సమితి అధ్యక్షురాలిగా శోభ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో సిడిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రగతి మహిళా పొదుపు సమితి అధ్యక్షురాలుగా నుస్తులాపూర్ గ్రామానికి చెందిన దొంత శోభ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలుగా నల్లగొండకు చెందిన తాళ్ళపల్లి జ్యోతి ఎన్నికయ్యారు. పాలకవర్గ సభ్యులుగా ఆయా గ్రామాల పొదుపు సంఘాల అధ్యక్షులు ఆకుల విజయ (పొలంపల్లి), గుజ్జుల పుష్పలత (రామకృష్ణ కాలనీ), కాడే స్వప్న(మొగిలిపాలెం), కేతిరెడ్డి జయపద్ర (పర్లపల్లి), మార్క లావణ్య (కొత్తపల్లి), దొంత భవాని (ఇందిరానగర్), కుంబార్కర్ విజయ (పర్లపల్లి - 2) కొనసాగుతారు. రెండవ సారి సమితి అధ్యక్షురాలిగా ఎన్నికైన శోభ మాట్లాడుతూ.... సమితి సభ్యులకు నిబంధనల మేరకు సేవలు అందించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పటును అందిస్తామని అన్నారు. ఈ ఎన్నిక నిర్వహణలో సిడిఎఫ్ ప్రతినిధులు లక్ష్మణ్, మంజుల, గణకురాలు మౌనిక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కి ప్రథమ స్థానం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో భాగంగా మున్సిపల్ అధ్వర్యంలో వివిద విభాగలలో నిర్వహించిన ర్యాంకింగ్‌లో పాఠశాల విభాగంలో శ్రీకృష్ణవేణి పాఠశాలకు ప్రథమ ర్యాంకింగ్‌లో నిలిచింది.శనివారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ కేటాగిరిలలో నిలిచిన విభాగల వారికి అవార్డులను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ పాఠశాల ఆవరణ,వేస్టు మేనేజ్మెంట్ నిర్వహణ,టాయిలెట్స్ నిర్వహణలో వివిధ రకాల కేటాగిరిలలో శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాల ప్రథమ స్థానం నిలిచిందన్నారు.పాఠశాలల ప్రిన్సిపల్ రాజిరెడ్డికి అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు, బొల్గం రాజు,గుడూరి భాస్కర్,అల్లడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన నాథరి లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబమని కేసీఆర్ సేవాదళ మండల అధ్యక్షుడు బింగి రాజు,కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి లక్ష్మణ్ దృష్టికి తీసుకోగా వెంటనే స్పందించి ప్రతిని కుటుంబానికి 4000 ఆర్థిక సహాయాన్ని చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆపదలో ఉన్నామంటే ఆదుకునే మనసున్న నాయకుడు బొద్దుల లక్ష్మన్‌కి బింగి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండ వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య, జిల్లా కార్యదర్శి చొప్పరి మహేష్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,పిట్టల నరేష్,అమరగాని శ్రీనివాసలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా అవతార్ మెహర్ బాబా జయంతి వేడుకలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



అవతార్ మెహర్ బాబా 129వ జయంతి వేడుకలను గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. మెహర్ బాబా భక్తులు ముందుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా జన్మదినం సందర్భంగా చిత్రపటంతో కల్యాణ్‌నగర్, లక్ష్మీనగర్, రీగల్ షూమార్టు చౌరస్తా వరకు భక్తులు కోలాటాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా 42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ హాజరై బాబా జన్మదిన కేక్ కట్ చేసి పంచారు. తదనంతరం భక్తులకు అన్నదానం చేశారు. బాబా మందిరం నిర్వహకులు విషంశెట్టి రామ్మోహన్ రావు, వారి కమారుడు విషంశెట్టి శ్రీనివాస్, రాజారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కైలాసం, శ్రీహరి, శ్రీరాములు, శ్రీనివాస్, సంతోష్, ఆర్.ముత్యం, సదానందం, అంజయ్య తదితరులున్నారు.

## లస్మక్కపల్లిలో ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం లస్మక్క పల్లి గ్రామంలో బిజెపి గ్రామ బూత్ అధ్యక్షులు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో 250 మందికి క్యాంప్ ఆధ్వ ర్యంలో ఉచితంగా ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపీణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత ఓం ప్రకాష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ హోటల్ అవసరాలకు సౌరవిద్యుత్ వాడేలా నిర్మాణం చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి..

**రాష్ట్ర పంచాయితీరాజ్ రురూల్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**



పర్యాటక శాఖ అధ్వర్యంలో సిరిసిల్ల పెద్దూరు శివారులో నిర్మిస్తున్న బడ్జెట్ హోటల్‌ను శనివారం రాష్ట్ర పంచాయితి రాజ్ రూరల్ డెవలప్మెంట్ పర్యాటక ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కార్యదర్శి మాట్లాడుతూ పర్యాటకులక సౌకర్యార్థం నిర్మిస్తున్న బడ్జెట్ హోటల్‌లో అన్ని హంగులతో విశేషంగా ఆకర్షించేలా మే మొదటి వారంలోపు పూర్తి చేయాలని అన్నారు. హోటల్ నిర్మాణం 18 కోట్లలతో జి ప్లస్1 విధనంలో నిర్మిస్తున్న బడ్జెట్ హోటల్ భక్తుల సౌకర్యార్థం గదులతో పాటు కాన్ఫరెన్స్ హాల్ నిర్మిస్తున్నామని, శుభకార్యాలు నిర్వహించేందుకు అవకాశం ఉండన్నారు. సరసమైన ధరలతో ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రంలో బడ్జెట్ హోటల్ నిర్మించడం జరుగుతుందని అన్నారు.



**మినిస్టేడియం పరిశీలన...:** పట్టణంలోని మినిస్టేడియంని ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానీయ సందర్శించారు. క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన వాకింగ్ ట్రాక్ వాలీబాల్ షటిల్ కబడ్డి కోర్టులు అందుబాటులో ఉన్నాయిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మినిస్టేడియం చాలా అందంగా నిర్మాణం జరిగిందన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం గతంలో సన్నద్ధమైన అభ్యర్థులకు ఇక్కడ శిక్షణ కార్యమాలను నిర్వహించమని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అధికారులు పాల్గొన్నారు

# ఆర్థిక పురోగతికి మార్గదర్శకంగా మహిళా పొదుపు సంఘాలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో శనివారం రోజున జరిగిన 22వ మహిళా వార్షిక మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైదాపూర్ సమితి అధ్యక్షురాలు శారద పాల్గొని మాట్లాడుతూ 2000 సంవత్సరంలో 50మంది సభ్యులతో మొదలై, నేటికి 569 సభ్యులతో 51లక్షల అభివృద్ధికి చేరుకొని సంఘాన్ని నడిపిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సంఘం చుట్టు ప్రక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని, ప్రతి ఒక్క మహిళ సంఘంలో చేరి సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేశిని సులోచన, సంధ్యారాణి, నూతన అధ్యక్షురాలు నన్నె సరోజన, పాలకవర్గ సభ్యులు, మహిళా పొదుపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్,పెన్షనర్లకు సర్కారు భరోసా

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల,ప్రభాతవార్త :** సీనియర్ సిటిజన్స్,పెన్షనర్లకు సర్కారు భరోసా కల్పిస్తున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్,తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా ప్రతినిధులు ఆ అసోసియేషన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి అసోసియేషన్స్ భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం,నిధులు మంజూరు చేయాలని కోరారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద సీనియర్ సీటిజన్స్ కోసం కౌన్సిలింగ్ కేంద్రం, అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వహణకు ధరూర్ క్యాంపులో ఖాళీగా ఉన్న ఎస్సారెస్పీ భవనంను కేటాయింపునకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల సీనియర్ సిటిజన్స్‌కు భరోసా కల్పించేందుకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011లో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో పలు కీలక ప్రయోజనాల సవరణలు ప్రభుత్వం చేసిందని వివరించారు. జిల్లా కేంద్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో కోటి రూపాయల నిధులతో వృద్ధాశ్రమం నిర్మిస్తున్నామన్నారు. పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు, పెన్షనర్స్, జర్నలిస్టులకు నగదు రహిత వైద్యసేవల కోసం జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరి సానుకూలంగా హామీ పొందడం పట్ల తమ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో జగిత్యాల జిల్లా నెంబర్ వన్‌గా నిలిచిందని అందుకు



కారకులైన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, జగిత్యాల డివిజన్ ఆర్డీవో మాధురి, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవో వినోద్‌కుమార్‌లు చేస్తున్న సేవలను ఎమ్మెల్యే వివరిస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్, పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ సహాయ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి, కోశాధికారి వెలముల ప్రకాష్‌రావు, ఉపాధ్యాక్షుడు ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ నాయకులు ఎక్బాల్, భీమయ్య, మానాల కిషన్, రాజేశ్వర్, శివానందం, బుచ్చిరెడ్డి, కమలాకర్, కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల - పెగడపల్లి రహదారి పనులు

# ప్రారంభించిన మంత్రి కొప్పుల



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రం బైపాస్ రోడ్డు నుండి పెగడపల్లి మండలం వరకు రూ. 20 కోట్లతో మంజూరైన తారురోడ్డు విస్తారణ పనులను శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బైపాస్ చౌరస్తా వద్ద స్థానిక సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..... రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధన్యత కల్పిస్తున్నామని, గ్రామాల్లో కూడా సిసి రహదారులు అద్వానంగా ఉన్నాయని, సిఎం కేసీఆర్ సారథ్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి సంక్షేమంతో పాటు పల్లెల అభివృద్ధి కి పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా గిట్టని వారు ఎట్లైనా విమర్శిస్తారని, వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, సాగర్ రావు, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, తహశీల్దార్ సుజాత, ఎంపిడివో వాసవి, పంచాయతీ రాజ్ డిప్యూటి మనోహర్ రావు, జ్ఞానేశ్వర్, ఇబ్రహీం పాల్గొన్నారు.

# మల్యాల పిహెచ్‌సి 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని మంత్రికి వినతి



**మల్యాల, ప్రభాత వార్త:** పాత సమితి కేంద్రంగా ఉన్నప్పటి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగానే కొనసాగుతున్న మల్యాల మండల కేంద్రంలో గల పిహెచ్‌సి ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిరికొండ రవి శంకర్‌లు రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ని కోరారు. శనివారం మల్యాల బైపాస్ రోడ్డు వద్ద తారు రోడ్డు విస్తరణ పనుల శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరై మంత్రి ఈశ్వర్‌ని ఆసుపత్రిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్యాల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉన్న పిహెచ్‌సి అభివృద్ధి చేయాలని, ఆసుపత్రికి నూతన భవనం కూడా నిర్మాణం జరిగిందని, పిహెచ్‌సిని అప్‌గ్రేడ్ చేసి 30 పడకల ఆసుపత్రిగా ప్రభుత్వం మంజూరు చేస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మరింత మెరుగైనా వైద్య సౌకర్యం అందుబాటులోకి విస్తరించే అవకాశం ఉందని వారు వివరించారు. ఈ మేరకు మంత్రి ఈశ్వర్ కు వినతి పత్రం కూడా అందజేశారు. ఇందుకు మంత్రి ఈశ్వర్ సానుకూలంగా స్పందించారు. ఆయనతో పాటు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కూడా ఉన్నారు.

## పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**కొనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ పోకల రేఖ ప్రారంభించారు. శనివారం పాఠశాలలో 2001వ బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చారి, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ఎంఈవో రఘుపతి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# పంట పొలాలు ఎండిపోకుండా ఉండేందుకు మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ

## - మంత్రి వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్, అధికారులు మండలంలో పర్యటన

**తంగళపల్లి, ప్రభాతవార్త :** పంట పొలాలు ఎండిపోకుండా ఉండేందుకు మంత్రి కేటీఆర్ రైతుల కోసం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంత్రి వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్‌కు మండలంలో పర్యటించి సమస్యను పరిష్కరించాలని మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంత్రి వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సిద్దిపేట పరిధిలోని రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ కాలువల నుండి వచ్చే నీటిని సిద్దిపేట జిల్లా బార్డర్‌ను ఆనుకొని ఉన్న తంగళపల్లి మండల గ్రామాల చెరువులను నింపి తద్వారా మండలంలోని చెరువులను నింపేందుకు కాలువలను పరిశీలన చేశారు. పంట పొలాలు ఎండిపో కుండా ఉండేందుకు తక్షణ చర్యలు చేపట్టి, రైతులకు భరోసా కల్పిం చాలని మంత్రి కేటీఆర్ సూచిం చారని వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ తెలిపారు. ఆ దిశగా చర్యలు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పిఎస్ వెంట అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జడ్పీటీసీ మంజుల లింగారెడ్డి, ఎంపిపి పడగల మానస రాజు, నీటిపారుదల ఎస్ఈ సారయ్య, సిద్దిపేట ఆర్డీవో



అనంతరెడ్డి, పిఎ గన్ రాజ్, జిల్లా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాల రావు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ విజేందర్‌రెడ్డి, సర్పంచులు అవినాష్ రెడ్డి, రమేష్, లతా తిరుపతిరెడ్డి, చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము, ఫ్యాక్స్ డైరెక్టర్ అనిల్‌రెడ్డి, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్యాగ దేవేందర్, ప్రదీప్‌రెడ్డి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆగని కలప అక్రమ రవాణా

## - పట్టించుకోని అటవీశాఖ అధికారులు

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలో అక్రమ టేకు కలప రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. మండలంలో తిమ్మాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి పెద్ద ఎత్తున టేకు దుంగలు నరికి నిల్వ ఉంచగా గ్రామానికి చెందిన మరికొందరు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం అటవీశాఖ అధికారులు కలపను స్వాధీనం చేసుకున్నారు. మండలంలో రామన్నపేట, చందుర్తి, తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లి, సనుగుల, లింగంపేట, కట్టలింగంపేట తదితర గ్రామాల్లో టేకు కలప రవాణా జోరుగా సాగుతుంది. అడవులను సంరక్షించవలసిన అధికారులు అందుబాటులో లేకపోవడంతో కలప స్మగ్లర్లకు ఆడిందే ఆట... పాడిందే పాట... అన్న చందంగా నెలకొంది. మామూళ్ల మత్తుతో కూడా వ్యవహారం జరుగుతున్నట్లు గ్రామాల్లో ప్రచారం జరుగుతుంది.



ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి అక్రమ టేకు రవాణాను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# టాస్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్స్ అనే అంశంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ సాధనకు, ఉద్యోగ ఉన్నతికి, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు, క్రమశిక్షణ, నిబద్ధత, సమయపాలన, సహానుభూతి అత్యవసరమన్నారు. నిరుద్యోగ యువత నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి టాస్క్ చేస్తున్న కృషిని వివరించారు. టాస్క్ హైదరాబాద్ ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ శ్రీరామ్ మనోజ్ మాట్లాడుతూ ఉద్యోగ సాధనకు ఆంగ్ల భాష పట్టు, సమాచార నైపుణ్యాలు, శరీర భాష, బృంద చర్చలు, మౌఖిక పరీక్షలకు అవసరమైన మెలకువలను వివరించారు.

# అటవీ భూమిని చదును చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

## - కేసు నమోదు

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం దేవుని తండా గ్రామంలో మైసమ్మ గుట్ట ప్రాంతంలో అటవీశాఖ భూమిని చదును చేస్తున్న ట్రాక్టర్‌ను శనివారం బీట్ ఆఫీసర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టుకొని చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. అటవీ ప్రాంతంలో చెట్లను నరికి భూమిని చదును చేస్తున్నారన్న సమాచారం మేరకు అటవీ అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొనగా రెండు ట్రాక్టర్లు దున్నుతుండగా ఇందులో ఒక ట్రాక్టర్‌ను అక్కడి నుంచి తరలించారు. సంఘటన స్థలంలో ఒకే ట్రాక్టర్ దొరకడంతో కేసు నమోదు చేశారు. సనుగుల గిరిజన తండాలో ప్రతిరోజు బ్లేడ్ ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని భూమిని చదును చేస్తున్నారు. సంఘటన స్థలానికి అటవీశాఖ రేంజర్ కలీలోద్దీన్ చేరుకొని పూర్తిస్థాయి విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. ఎవరైనా అటవీ భూములను




ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# గ్రానైట్ తవ్వకాలను నిలిపివేయాలి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో గ్రానైట్ తవ్వకాలను నిలిపివేయాలని గ్రామ రైతులు అధికారులను కోరారు. ఫాజుల్‌నగర్ గ్రామంలోని లింబాద్రి బోరు గ్రానైట్ తవ్వకాలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌కు స్థానిక ఎంపిటిసి సభ్యులు జక్కుల కవిత తిరుపతి, గ్రామ రైతులు కలిసి దరఖాస్తు చేయగా స్పందించిన కలెక్టర్ మైనింగ్ ఆర్ఐ, రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్‌ను విచారణకు ఆదేశించారు. ఇందులో భాగంగా శనివారం అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు అధికారులకు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ గతంలో 2012లో తవ్వకాలను నిలిపివేయాలని అప్పటి కలెక్టర్‌కు ఎమ్మార్వోకు దరఖాస్తు చేసినప్పటికీ కొందరు అధికారులు 2015లో అష్టలక్ష్మి గ్రానైట్ వెంకటాద్రికి పర్మిషన్ ఇచ్చామని చెప్పినట్లు తెలిపారు. గ్రానైట్ తవ్వకాల వల్ల ఆకుకూరలు, కూరగాయలు, డైరీ ఫాం ద్వారా పాలు, కోళ్లఫారం రైతులు, వ్యవసాయంపై ఆధారపడ్డ రైతులు రోడ్డునపడే పరిస్థితి ఉన్నందున వెంటనే కలెక్టర్ స్పందించి పర్మిషన్ రద్దు చేయాలని కోరారు.

# ఏఎల్ మల్లయ్య మృతి గంగపుత్ర జాతికి తీరని లోటు

**రుద్రంగి, ప్రభాతవార్త :** గంగపుత్ర జాతి అభివృద్ధి కోసం ఎనలేని సేవలు చేసిన యోధుడు, రాష్ట్ర ప్రదేశ్ గంగపుత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏఎల్ మల్లయ్య శనివారం మధ్యాహ్నం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందడం యావత్ గంగపుత్ర జాతికే తీరని లోటని, ఆయన మృతి తమను ఎంతగానో కలిచివేసిందని రాష్ట్ర గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి తోకల తిరుమల్, గంగపుత్ర సంఘం నాయకులు శ్రీనివాస్ రమేష్, నర్సయ్య, గంగాధర్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 సంవత్సరాలకు పైగా గంగపుత్ర జాతికి జరుగుతున్న అన్యాయాన్ని లేవనెత్తి ఉమ్మడి రాష్ట్రమే కాకుండా దేశ్యాన్ని నలుమూలల వరకు వెళ్లి గంగపుత్ర జాతి అభివృద్ధి కోసం పోరాటాలు చేసి ఆయన చేసిన కృషి గంగపుత్ర జాతి ఏనాటికి మరువలేదన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో ఆయనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకుని ఆవేదన చెందారు. ఆయన మరణం యావత్ జాతికి తీరని లోటని, ఆయన ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు.

# అవినీతిలో బిఆర్ఎస్ ప్రభుత్వం



**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అప్పుల్లో ముంచిందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య అన్నారు. రాష్ట్రశాఖ ఆదేశాలతో గ్రామ గ్రామాన జరుగుతున్న స్ట్రీట్ కార్నర్ సమావేశం చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. ముఖ్య అతిథిగా అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస స్కారు అవినీతిలో కూరుకుపోయారని, ధాన్యం కొనుగోలులో క్వింటాల్‌కు 4, 5 కిలోలు ఎందుకు ఎక్కువ తూకం వేశారో తెరాస నాయకులు సమాధానం చెప్పాలని అన్నారు. అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, శక్తి కేంద్రం ఇంచార్జి చింతకుంట గంగాధర్, బూత్ అధ్యక్షులు గడికొప్పుల జీవన్, మెంగని రాజేందర్, కూతురు మహేందర్‌రెడ్డి, ఐతం వంశీ, పత్తిపాక బాలయ్య, దుద్యాల లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ పద్మశాలి సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక

వైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వైటింక్లయిన్‌కాలనీ హనుమాన్ ఆలయంలో పద్మశాలి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఫైవ్ మెన్ కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో ఎన్నుకోవడం జరిగింది. శనివారం హనుమాన్ దేవాలయంలో జరిగిన కార్య క్రమంలో కాలనీ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షునిగా గుండేటి ప్రభా కర్, ప్రధాన కార్యదర్శి దేవునిపల్లి చక్రపాణి, మహిళా అధ్యక్షురాలుగా భీమనాథుని విజయ, కనుకుంట్ల మల్లీశ్వరీలను ఏకగ్రీవంగా సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షులు గుండేటి ప్రభాకర్ మాట్లాడుతూ కుల బాంధవుల సహకారంతో పద్మశాలి సేవా సంఘం అభ్యున్నతికి పాటుపడతానని అన్నారు. సంఘం పటిష్టత కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి కుల బాంధవులందరికీ పద్మశాలి గుర్తింపు కార్డులు ఇప్పించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు బండారి రాజమల్లు, ఆడేపు వెంకటేశ్వర్లు, కనకయ్య, కుంట్ల సాంబయ్య, జల్ది శంకర్, సాంబారి రాజేష్, బండారి శ్రీనివాస్, కట్కూరి శంకర్, సత్యం, నల్ల వెంకటేష్ తదితరులున్నారు.

## కాలనీ భక్తజన మండలి భక్తులకు దక్కిన భాగ్యం

వైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



భద్రాచలంలో జరుగుతున్న శ్రీరాముల వారి కల్యాణానికి కోటి తలంబ్రాల వడ్లు వలచే భాగ్యం వైటింక్లయిన్‌కాలనీ భక్త జన మండలి భక్తులకు దక్కింది. శ్రీరామ చంద్రమూర్తికి పరమ భక్తుడైన రామదాసు వంశానికి చెందిన రామదాసు తిరుపతి, రాములోరి కల్యాణానికి కోటి తలంబ్రాల వడ్లను ఆర్తి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు భీమనాథుని విజయ చంద్రశేఖర్‌కు పంపారు. శనివారం కాలనీ భక్త జన మండలి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో వడ్లను వలిచే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ చంద్రశేఖర్ మాట్లాడుతూ సీతారాముల కల్యాణానికి కోటి తలంబ్రాలలో భాగంగా వడ్లను వలిచే భాగ్యం దక్కడం జన్మజన్మల పుణ్యంగా భావిస్తున్నామని అన్నారు. ఒలిచిన వడ్లను వడ్ల పొట్టును భద్రాచలంకు పోస్టు ద్వారా పంపించడం జరుగుతుందని అన్నారు. బియ్యాన్ని దేవాలయ శాఖ వారు కోటి తలంబ్రాలలో కలుపుతారని, వడ్ల పొట్టును హోంకు వాడుతారని అన్నారు. ఇంత మంది పుణ్య కార్యానికి అవకాశం కల్పించిన రామదాసు తిరుపతికి భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమా, విజయ, లలిత, స్వప్న, కళ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జనవాసాల మధ్య ఆయుధాలు ప్రదరిస్తే కేసులు

### -తల్వార్లు డ్యాన్సర్ల అరెస్ట్

కోనరావుపేట,ప్రభాతవార్త

జనవాసాల మధ్య ఆయుధాలు ప్రదరిస్తే చట్టరంగా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రమాకాంత్ అన్నారు.శనివారం పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ మామిడిపల్లి గ్రామంలో వివాహ్ వేడుకల్లో తల్వార్లతో డ్యాన్స్‌లు చేసిన బడుగు వంశీ, బడుగు దినేష్‌ల పై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. డీజేలతో, బర్త్‌డే పార్టీల పేరుతో బహరింగా ప్రదేశాల్లో ఆయుధాలు ధరించి, వేడుకలు చేసుకుంటే చర్యలు తప్పవన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వ్యక్తుల వివరాలను పోలీసులకు అందించాలనీ, వారి పేర్లను పోలీసులు గోప్యంగా ఉంచుతారని ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు.

# రసాయనిక ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వద్దు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గ పరిధిలోని కిష్టాపురం గ్రామంలో గాలి, నీరు, భూమిని కలుషితం చేసే అత్యంత ప్రమాదకరమైన ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వవద్దని కోరుతూ ఫార్మా కంపెనీ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో మునుగోడు, చిట్యాల, నారాయణపురం మండలాలకు చెందిన అఖిలపక్ష రాజకీయ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ పీడిత ప్రాంతంలో సాగు, తాగు నీటి కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తుంటే మరొక పక్క ప్రజలకు హాని చేసే ఫార్మా కంపెనీలకు ఈ ప్రాంతంలో అవకాశం ఇవ్వడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫార్మా కంపెనీ యాజమాన్యాలు ఇచ్చే డబ్బులకు ఆశపడి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎలాంటి సర్వేలు చేయకుండా ఇష్టారీతిన ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ వ్వడం జరుగుతుందని ఆరోపించారు. ప్రజలు వ్యతిరేకించే ఫార్మా కంపెనీ ఈ ప్రాంతంలో నెలకొల్పితే పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, జాజుల అంజయ్య, పోలగోని సైదులుగౌడ్, బొల్గూరి లింగయ్య, బొడ్డు నాగమణి, మిరా ్యల వెంకన్న, గురిజా రామచంద్రం, తాటికొండ సైదులు, రవీందర్, పగిళ్ల భిక్షం, బొజ్జ శ్రీనివాస్, పంతంగి సా ్వమి, సత్యనారాయణ, మారగోని అంజయ్య, బోయ సతీష్, నందిపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

హైద్రాబాద్ నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ బిటెక్ విద్యార్థి నవీన్‌ను దారుణంగా హత్య చేసి శరీర భాగాలను వేరే చేసిన హరిహరను, కాకతీయ మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారణమైన సైఫ్‌ను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నేతలు పాలడుగు నాగార్జున, పందుల సైదులు, బకరం శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పెద్ద గడియారం చౌరస్తాలో కాకతీయ మెడికల్ విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన సైఫ్, ఎంజియు బిటెక్ విద్యార్థి నవీన్‌ను ప్రేమ వ్యవహారంతో హత్య చేసిన హరిహరల కిరాతకాలను నిరసిస్తూ ఐక్య విద్యార్థి యువజన సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం ఇవ్వడానికి నేతలు వెళ్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ క్రమంలో నాయకులను అరెస్టు చేసి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి 45 రోజుల్లోపు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల రిజిస్ట్రార్లు, ప్రిన్సిపల్‌ల నిర్లక్ష్యమే అఘాయిత్యాలకు కారణమవుతుందన్నారు. ఉన్మాదులను కట్టడి చేయడంలో వారు ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందూరి సాగర్, కట్టెల శివకుమార్, అయితగోని జనార్ధన్‌గౌడ్, కొండేటి మురళి, కట్టా వినయ్, గాదె నర్సింహ, బొల్లు రవీందర్, కొంపెల్లి రాము, బొల్లేపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో విఫలమైన తెలంగాణ ప్రభుత్వం

### శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేక నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బ ందులకు గురవుతున్నారని, పాలనా పరంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు మహబూబ్ నగర్ పార్లమెంటు ప్రబారి వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు.శనివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శక్తి కేంద్రంలో గల 165,166,167 గల బూత్‌లలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.రాజ్యాంగ, మహిళా, రైతు,ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అమలు చేసి అందరినీ ఇబ్బందుల పాలు చేస్తున్నారని, ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేకపోయారని ఆయన అన్నారు. యువకులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారని, పేద వారికి రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులకు పెన్షన్లు, డబల్ బెడ్ రూం ఇళ్ళు, 3 ఎకరాల స్థల ం అన్నీ అంది ద్రాక్షగా మారాయని అన్నారు.రైతులకు రైతు బంధు ఇవ్వకుండా, రుణమాఫీలు చేయకుండా వారిని మోసం



చేస్తున్నారని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, దళిత బంధు పేర మరోమారు ప్రజలను మోసం చేయడానికి సిద్ధమయ్యారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నారని, అంతే కాకుండా పక్క దేశం పాకిస్థాన్ కూడా ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని , శత్రుదేశ ప్రజలు కూడా కోరుకునే శక్తివంతమైన నాయకత్వం మోడీదే నని ఆయన అన్నారు.ఎన్నో విపత్కర పరిస్థితుల్లో కూడా దేశాన్ని ముందంజలో నడుపుతున్న శక్తివంతమైన నాయకుడని, ఎన్నో ప్రాజెక్టులను ఆయన పూర్తి చేస్తున్నారని, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ వందే భారత్ రైళ్ళ ప్రాజెక్టు, కరోనా టీకాలు,మందులు, జాతీయ రహదారుల అభివృద్ధి, మరుగుదొడ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆయన చేపడు తున్నారని అన్నారు. రైతులు, మహిళలు, పేదలు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ కార్యక్రమాలను అంద జేస్తున్నారని అన్నారు.ఫ్రాన్స్ లాంటి దేశాలు, బిల్‌గేట్స్ లాంటి వ్యక్తులు మోడీ గారిని, భారతదేశాన్ని అభినందించకతప్పలేదని, ఎన్ని కలకు ముందు ఇచ్చే కేసీఆర్ హామీలను నమ్మొద్దని , మోడ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు.కార్యక్రమంలో వనం శంకర్ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నడింపల్లి శ్రవణ్, వనం వెంకటేశ్, తోటకూరి లింగయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, ఈటెల మల్లికార్జున్, పాల్వాయి భాస్కర్ రావు, అధ్యక్షుడు బి.శంకర్, కల్లూరి కార్తికేయ, చిక్కుల చందు, బొడ్డుపల్లి మహేశ్, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కు అందజేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన చిన్నలచ్చి స్వామి కుమారుడు హేమేందర్ అనారోగ్యం కారనంగా అత్యవసర చికిత్స చేయించుకోడానికి ఆర్థిక పరిస్థితి బాగాలేదని స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను సమాయం చేయాలని కోరగా ఆయన రూ.1.5 లక్షల ఎల్ఓసి చెక్కును ముఖ్యమంత్రి సమాయనిధి ద్వారా మంజూరు చేయించి శనివారం నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో స్వామి కుటుంబానికి అందజేశారు.ఆయన చేసిన సహాయానికి వారి కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా ఎమ్మెల్యే దాసరి జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని కారు అసోసియేషన్ జెండా కూడలి వద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి పంచారు. తదనంతరం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మళ్లీ రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా మరోమారు గెలవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అది రోహించాలని, ఆయన ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సెలర్స్ లైశెట్టి బిక్షపతి, పైడా రవి, పాగాల శ్రీకాంత్, నాంసాని సర్వేష్‌బాబు, సాబీర్ ఖాన్, దేవనంది దేవరాజ్, టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్, వెన్న రవీందర్, కాశిపాక వాసు, బొంకూరి అకిల్, చొప్పరి అన్వేష్, బొంకూరి మధు, అరికెళ్ల ప్రసాద్, బాలసాని నరేష్, కల్యాణ్, ఆవుల సంతోష్, సముద్రాల రాజ్‌కుమార్, సుధగోణి సంతోష్, తక్దీర్, సతీష్ తదితరులున్నారు.

## వైద్య ఖర్చులకు దాతలు ఆదుకోవాలి

**- 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 12వ డివిజన్‌కు చెందిన బీర విజయ్ అనే ఆటో డ్రైవర్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆపరేషన్ కోసం 6లక్షల రూపాయల ఖర్చు అవుతుందని, నిరుపేద కుటుంబానికి చెందిన ఆయనకు దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ కోరారు. శనివారం విజయ్‌ను కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, వైద్య ఖర్చులపై అడిగి తెలుసుకున్నారు. తమవంతుగా నిత్యవసర సరుకులు అందజేస్తామని, ఆరమగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దృష్టికి ఈ విషయంపై తీసుకెళ్లి ఆపరేషన్ కోసం సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయిస్తామని భరోసా కల్పించారు.

## విద్యా ప్రమాణాలు పెంచుటకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కృషి చేయాలి

**పెద్దపల్లి డీఈవో మాధవి**

ఎలిగేడు,ప్రభాతవార్త :



తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించడమే కాదు వారి విద్యా ప్రమాణాలు మెరుగు పడటానికి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని పెద్దపల్లి డీఈవో పెద్దపల్లి మాధవి అన్నారు. శనివారం ఎలిగేడు సుల్తాన్‌పూర్ పాఠశాలలో పోషకుల సమావేశానికి డీఈవో మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఎన్నో నిధులను మంజూరు చేస్తుందని గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు విద్యావంతులు ప్రభుత్వ పాఠశా లలు మెరుగైన విద్య అందుతుందని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సుల్తాన్‌పూర్ సర్పంచి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మా వంతు కృషి చేస్తున్నామన్నారు. పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కారం రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుదర్శన్,గుజ్జుల జీవన్‌రెడ్డి,సంతోష్‌రెడ్డి, జ్ఞానేశ్వర్లతో పాటు విద్యా కమిటీ చైర్మన్లు పోషకులు ఉపాధ్యయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకల్ని మండలంలోని అన్ని గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణక రాజనరసయ్య,సర్పంచులు బుర్ర సింధుజ,మాడ కొండల్‌రెడ్డి,గొల్లె కావేరి,ఐలయ్యయాదవ్,ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డిలతో పాటు టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలు 25వేల కోట్ల రూపాయల వెంటనే చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ ఇంక్లయిన్‌పై జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణికి రావాల్సిన బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంచడం వలన ఆర్థికంగా సంస్థ నష్టపోవడం మంచిది కాదని తెలిపారు. దీని వల్ల పారిశ్రామిక అశాంతి సింగరేణి ఏరియాల్లో జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గేట్ మీటింగ్‌లో నాయకులు ఆకుల హరిణ్, మాదాసు రవీందర్, బోడకుంట రాజేశం, తాట్ల లక్ష్మయ్య, వై.కోటయ్య, రాపోలు వజ్ర వేణు, పెంచాల వెంకటస్వామి, సంగాని సాంబయ్య, ఆరెపల్లి వెంకట రాజం, బీమునిపల్లి నారాయణ, పింగిలి అజయ్ కుమార్, రాయి సారయ్య తదితరులున్నారు.

## ట్రినిటిలో మెగా రక్తదాన శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో వ్యవస్థాపకులు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 32 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని మాత శిశు కేంద్రంలో ఉన్న వారికి పండ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి హాజరై పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కళాశాలలో ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, ఇండియన రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ అజీజ్, డాక్టర్ కంకటి శ్రీనివాస్, ఎవో సురేష్, రాజిరెడ్డి, ఇతర విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్, పద్మిని, స్వాతి, ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రాజేందర్ తదితరులున్నారు.




## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామికి 1 కేజీ వెండి విరాళం అందించిన కలెక్టర్ దొడ్డే ఆంజనేయులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానానికి జార్ఖండ్ రాష్ట్రంలోని పలామ జిల్లా కలెక్టర్ దొడ్డే ఆంజనేయులు దంపతులు



వారి తండ్రి కీ.శే. దొడ్డే పోచయ్య - మణెమ్మ జ్ఞాపకార్థం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి వెండి కిరీటాల కోసం వారి బావ సోదరి అయిన గోష్క అరుణ - శంకర్‌ల చేతుల మీదుగా శనివారం కమిటి సభ్యులకు ఒక కేజీ వెండిని విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఆకుల రాజేందర్, మాగంటి భాస్కర్, ముదాం తిరుపతి, జవాజీ సురేష్, దొడ్డి శ్రీకాంత్, దొడ్డే దినేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## యుప్ టివి సీఈవో పాడి ఉదయ్‌నందన్ రెడ్డికి జన్మదిన వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



యుప్ టివి అధినేత పాడి ఉదయ్‌నందన్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ హుజు రాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జమ్మికుంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తుమ్మేటి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ పద్మశాలి సదస్సుకు జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 25, 26 తేదీల్లో దుబాయిలో నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న వరల్డ్ గ్లోబల్ పద్మశాలి సదస్సుకు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ప్రత్యేక ప్రతినిధిగా హాజరు కానున్నారు. సమా వేశానికి ప్రపంచ నలు మూలల నుంచి వివిధ రంగాల్లో నిపుణులైన పద్మశాలి ప్రముఖులు పాల్గొంటా రని తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సమాజం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక అంశాలపై ఇందులో చర్చలుంటాయని, దానితోపాటు వివిధ అంశాలపై భవిష్యత్ కార్యాచరణ ఈ సమావేశంలో రూపొందించనున్నట్లు తెలిపారు. అంతేగాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలను ఏకతాటిపైకి తీసుకు రావడం కోసం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

**తాంసి, ప్రభాతవార్త:**



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని బోథ్ ఎమ్మెల్యే బాపురావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని తాంసి, కప్పర్ల, పొన్నారి, వడ్డాడి, బండల్ నాగాపూర్ గ్రామాలకు చెందిన పలువురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. దేశం దృష్టిని ఆకర్షించేలా అనేక కార్యక్రమాలను ప్రవేశ పెట్టిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని పునరుద్ఘాటించారు. అనంతరం తాంసి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న రెడ్డి సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అలాగే బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జడ్పీ టీసీ తాటిపెల్లి రాజు, ఎంపీపీ మంజుల శ్రీధ ర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, సర్పంచులు స్వప్న రత్న, ప్రకాష్, కేమ సదానందం, బొల్లి సౌంద ర్య, శ్రీనివాస్, వెంకన్న, వైస్ ఎంపీపీ రఘు, మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోథ్ ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

**బోథ్, ప్రభాతవార్త:**

మండలంలోని ఆదర్శ పాఠశాలను జిల్లా విద్యాధికారి టి. ప్రణీత సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను వీక్షించి ప్రీ ఫైనల్ పరీక్షలు, వార్షిక పరీక్షల కోసం సన్నద్ధమవుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు వివిధ సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలు అడగగా విద్యార్థులు చెప్పిన సమాధానాలలకు సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నవంబర్ నుంచి నిర్వహిస్తున్న



ప్రత్యేక తరతగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వార్షిక పరీక్షలకు సంబంధించి భయాన్ని వదిలిపెట్టి ధైర్యంతో పరీక్షలకు సన్నద్ధం అవ్వాలని ఆమె విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు చూపించే శ్రద్ధను, పాఠశాల వాతావరణం చూసి ప్రిన్సిపాల్‌ను ,ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పిల్లి కిషన్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎం. ఉమేశ్‌రావు, విద్యాధికారి సీసీ రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రత్నాపూర్, రుయ్యాడి గ్రామాల్లో ప్రజా గోస-బీజేపీ భరోసా

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తలమడుగు మండలంలోని రత్నాపూర్, రుయ్యాడి గ్రామాల్లో ప్రజా గోసా- బీజేపీ భరోసా కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల బీజేపీ జిల్లా అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీల గురించి , ప్రజలకు చేస్తున్న అన్యాయాల గురించి, పథకాల పేరు మీద బీఆర్ఎస్ నాయకులు దోచుకుంటున్న తీరుపై ఆయన మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇల్లు, పసల్ బీమా వంటి మంచి పథకాలతో ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి స్వామి, మండల పార్టీ ఉపాధ్య క్షుడు నక్క ధనంజయ్, ప్రధాన కార్య



దర్శి దేవన్న, బాతురి నర్సిములు, గోక సుభాష్‌రెడ్డి, మాదవి, మాదవ్‌రావు, పెందూర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

కాకతీయ మెడికల్ కళా శాలలో పోస్టు గ్రాడ్యు యేషన్ మొదటి సంవత్సరం చదువుతున్న ధరావత్ ప్రీతి ఆత్మహత్య చేసుకోవ డానికి కారులైన వారితో పాటు ఫిర్యాదు చేసిన పట్టించుకోని కాకతీయ మె డికల్ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా లంబడా ఐక్యవేదిక అధ్యక్షులు జాదవ్ మహేందర్ డిమాండ్ చేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘటనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## రసాభాసగా మండల సర్వ సభ్య సమావేశం

**జైనథ్, ప్రభాతవార్త:**



మండలంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి 22 ఏజెండా అంశాలు ఉండగా, 10 ఏజెండా అంశాలతో ముగించడం జరిగింది. ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, మండల తహసీల్దార్ రాఘువేంద్రరావు, ఎంపీడీఓ గజానన్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావుకు ఎటువంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా నిరాల గ్రామ ఎంపీటీసీ చౌదరి వైష్ణవి చంద్రకాంత్‌కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించారని బీజేపీ నాయకులు తెలిపారు ఈకార్యక్రమంపై బీజేపీ నాయకులు ఆడా సర్పంచ్ పాయల్ శరత్, కౌట సర్పంచ్ బోయర్ విజయ్, పార్డి(కె) సర్పంచ్ అస్తక్ ఉజ్వల సుభాష్, దీపాయిగూడ ఎంపీటీసీ కరుణాకర్‌రెడ్డి, నిరాల ఎంపీటీసీ చౌదరి వైష్ణవి చంద్రకాంత్, లక్ష్మీపూర్ ఎంపీటీసీ జయమాల, మనోజ్, ఎంపీడీఓను, ఎంపీపీని నిలదీశారు. ఈ సమావేశ మందిరంలో సభ్యుల ముందర బీజేపీ నాయకులు బైఠాయించడం జరిగింది. ఈసర్వసభ్య సమావేవం రసవత్తర కారణంగా మధ్యంతరంగా నిలిపివేయడం జరిగింది.

## క్రీడా పాఠశాలతో ఉజ్వల భవిష్యత్తు

**-డీడీటీడబ్ల్యూ డాక్టర్ ఎం. దిలీప్‌కుమార్**

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



ఆదర్శ గిరిజన క్రీడ పాఠశాలలతో గిరి పుత్రులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. దిలీప్‌కుమార్ అన్నారు. ఉట్నూర్ కెబీ కాంప్లెక్స్ మైదానంలో శనివారం ఉట్నూర్ డివిజన్ స్థాయి క్రీడా పాఠశాలల ఎంపిక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో నాలుగేళ్ల క్రితం ప్రారంభమైన క్రీడా పాఠశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 160 పతకాలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సాధించడం గొప్ప విషయమని తెలిపారు. క్రీడా పాఠశాలల బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు అందుబాటులో ఉండేలా డివిజన్ స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 28న జాతర్లలో బోథ్ డివిజన్‌వారికి, మార్చి 1న ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆదిలాబాద్ డివిజన్ వారికి ఎంపిక పోటీలు ఉంటాయని చెప్పారు. అనంతరం జెండా ఊపి శరీర దారుఢ్య పరీక్షలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, ఏటీడీఓ క్రాంతి, ప్రధానోపాధ్యాయులు ఆర్ రిథమ్, జె. హేమంత్, ఆర్ శ్రీనివాస్, ఆర్ రవీందర్, జలపతి, సునీత, స్వప్న, కోచ్లు సునంద్, శివ, శేఖర్, జైవంతు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త



## వెంకన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



మండలంలోని బరంపూర్‌లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానంగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఆలయ అభివృద్ధికి నావంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సత్కారం చేశారు. వీరి వెంట ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అబ్దుల్లా శాస్త్రి, సత్యనారాయణ, గజానంద్, వినోద్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



పట్టణంలోని ఖానాపూర్ చెరువును, తిర్పెల్లిలోని ఆర్‌అండ్ బీ రోడ్డు (పాత హైవే)ను, కేసీఆర్ కాలనీలోని రెండు పడకల గదుల ఇండ్లను శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనులు వేగవంతంగా చేయాలని, నాణ్యమైన వస్తువులను వాడాలని సూచించారు. ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రంలో ఇటువంటి పనులు ఎక్కడ నడిచిన సంబంధిత అధికారులు ప్రతి రోజు ఒక్కసారైనా సందర్శించాలని కోరారు. కలెక్టర్ వెంట ఆర్‌అండ్‌బీ ఈఈ నర్సయ్య, డీ ఈఈ సురేష్, మున్సిపల్ కమిషనర్ ఏ. శైలజ ఉన్నారు.

## ఎంపీపీ చాంబర్ ఎదుట బీజేపీ నాయకుల బైఠాయింపు

**జైనథ్, ప్రభాతవార్త:**



సర్వ సభ్య సమావేశం అనంతరం బీజేపీ నాయకులు ఎంపీపీ చాంబర్ ముందర బైఠాయించి నిరసన చేపట్టారు. భారత్ మాతాకీ జై అని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఎంపీపీని చాంబర్‌లోకి రానివ్వకుండా భారత్ మాతాకి జై అని నినాదాలు చేస్తూ ఎంపీపీ చాంబర్‌కు తలుపులు వేయడం జరిగింది. .ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆడా సర్పంచ్ పాయల శరత్, కౌట సర్పంచ్ బోయర్ విజయ్, పార్డి(కె) సర్పంచ్ అస్తక్ ఉజ్వల సుభాష్, దీపాయిగూడ ఎంపీటీసీ కరుణాకర్‌రెడ్డి, నిరాల ఎంపీటీసీ చౌదరి వైష్ణవి, చంద్రకాంత్, లక్ష్మీపూర్ ఎంపీటీసీ జయమాల మనోజ్, కూర్చొని నిరసన తెలిపారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**బోథ్, ప్రభాతవార్త:**

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది పంద్రం శంకర్ అన్నారు. మండలంలోని పార్డి(బి) గ్రామ పంచాయతీలో టీవీటీ పరుపులపల్లి పార్డీ గ్రామాలలో గ్రామస్తులకు న్యాయవాది పంద్రం శంకర్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు ప్రస్తుత పరిస్థితుల్లో తప్పకుండా చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని, అలాగే ఆదివాసీ గ్రామాలలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేశించాలని, యువత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జుగ్నక్ మారుతి, సర్మేడి తొడసం లక్ష్మణ్, ఆయా గ్రామాల పటేళ్లు పంద్రం జైతు, జుగాదిరావు, కైలాస్, మాజీ సర్పంచ్ తొడసం గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గురుమతి సమాగమ్

## - పంజాబ్ నుంచి తరలివచ్చిన గురువులు

ముధోల్, ప్రభాతవార్త : ముధోల్ మండల కేంద్రంలో శనివారం శ్రీ సంత్ శిరోమణి సద్గురు రవిదాస్ మహారాజ్ 64వ జయంతిని పురస్కరించుకుని మోచి కుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గురుద్వారా సాహెబ్‌లో పవిత్ర గ్రంథమైన గురుగ్రంథ సాహిబ్‌ను ప్రతిష్టించారు. మహారాష్ట్రలోని నాందేడ్ గురుద్వారా లంగర్ సాహెబ్ నుంచి ప్రత్యేక పల్లకిలో భజన, సంకీర్తనల మధ్య గురుగ్రంథ సాహెబ్‌ను సంత్ బాబా నరేంద్రసింగ్ చీఫ్ మేనేజర్ గురుద్వారా లంగర్, సంత్ బాబా బలివీందర్‌సింగ్ చీఫ్ గురుద్వారా లంగర్‌శ్రీ హుజూర్ సాహెబ్‌నాందేడ్ ప్రత్యేక సహకారంతో తీసుకువచ్చి ప్రతిష్టించారు. భాయ్ మందిర్‌సింగ్ పంత్ సేవక్ దత్య దోహబ పంజాబ్ , కీర్తనభాయ్ కుల్దీప్ సింగ్ పవిత్ర గ్రంథం సారాంశాన్ని భక్తులకు వివరించారు. 36 మహా పురుషుల వాణి పవిత్ర గ్రంథంలో వివరించడం జరిగిందన్నారు. ఒకరికొకరు ప్రేమను పంచుకోవడంతోపాటు సహపంక్తి భోజనాలు చేయడంతో అందరూ సమానులే అనే భావన పెంపొందుతుందన్నారు. భగవంతుని నామ స్మరణ ఎంతో పవిత్రమైందన్నారు. సంత్ శ్రీ రవిదాస్ మహారాజ్ బోధనలు ప్రతీఒక్కరు తెలుసుకోవాల్సి న అవసరం ఉందన్నారు.



అన్నిమతాల సారం ఒకటేనని వెల్లడించారు. అనంతరం సహపంక్తి భోజనాలు ఏర్పాటుచేశారు. ఎంతో భక్తి శ్రద్ధలతో తీసుకువచ్చిన పవిత్ర గ్రంథాన్ని స్థానికులు దర్శించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్‌కు చెందిన గురువులు, స్థానిక శ్రీ సంత్ రవిదాస్ మోచికుల సంఘ సభ్యులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ముధోల్, ప్రభాతవార్త :



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారి అవసరాలను గుర్తించి అభివృద్ధి చెదంఆలన్నదే సిఎం కేసీఆర్ లక్ష్యమని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. శనివారం తానూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల నాయకులతో కలిసి శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జె. చంద్రకాంత్, జడ్పి వైస్ చైర్మెన్ సాగరబాయి రాజన్న, సొసైటి అధ్యక్షుడు నారాయణరావు పటేల్, ఉపాధ్యక్షుడు నాగనాథ్, ఆత్మ చైర్మెన్ పోతారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తాడేవార్ విఠల్, భైంసా ఏఎంసి మాజీ చైర్మెన్ పిప్పెర కృష్ణ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ యాదవ్, పుండలీక్, మాజీ సర్పంచ్ మాధవ్‌రావు పటేల్, కో ఆప్షన్ సభ్యులు గోవింద్ పటేల్, సిఈవో భూమయ్య, ఏఈవో, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# దశల వారీగా పట్టణ అభివృద్ధి

## - మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్ అన్నారు. శనివారం పట్టణంలోని 14వ వార్డు సోఫీనగర్‌లో మైనార్టీ కమ్యూనిటి హాల్ భవన నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, కౌన్సిలర్ అబ్దుల్ మతీన్, లక్ష్మణ్, చిన్నయ్య, సాయికిరణ్, రఫి, మజీద్, సత్తార్, చాంద్‌పాషా, నగేష్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసమే తనిఖీలు

## - ముధోల్ సిఐ వినోద్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త :



బాసర మండలంలోని టాక్లీ గ్రామంలో శనివారం రోజు పోలీసులు కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు భైంసా ఏఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్ ఆధ్వర్యంలో ప్రజల భద్రత కోసం టాక్లీలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించినట్లు ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహారాష్ట్ర సరిహద్దు గ్రామం కావడంతో అనుమానస్పద వ్యక్తులు రాకపోకలు సాగిస్తుంటారని అన్నారు. అను మానస్పద వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ వాహనానికి సంబంధించిన అన్ని ధృవపత్రాలను తమవెంట ఉంచుకోవాలన్నారు. తనిఖీల్లో 60 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు ఎస్సైలు, ఆరుగురు ఏఎస్సైలు, 60 మంది కానిస్టేబుల్, హోంగార్డులు పాల్గొన్నారు.

# బీడీ పరిశ్రమ రక్షణ కోసం పోరాడుదాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బీడీ కార్మికుల ఉపాధిని కాపాడుకోవడానికి ఉద్యమిద్దామని రాష్ట్ర అధ్యక్షులు చింత భూమేశ్వర్, ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ కార్మికులకు పిలువు నిచ్చారు. శనివారం నిర్మల్ జిల్లా భైంసాలో జరిగిన తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్స వ మహాసభల సందర్భంగా జెండాను యూనియన్ జిల్లా నాయకులు ఎం.హరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కోటిన్నర మందికి పైగా బీడీ పరిశ్రమపై ఆధారపడి ఉన్నారని, కార్మికుల కూలీ పెంపుదలపై జీవన భృతికై, పీఎఫ్, ఈఎస్ఐ చట్టాల అమలుపై కొట్లాడి విజయం సాధించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దుచేసి కార్పోరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. స్వదేశీ జపంతో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ,స్వదేశీ కుటీర పరిశ్రమ బీడీలపై ఆంక్షలు విధించి బీడీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. బీడీ పరిశ్రమలో తంబాకుపై 18 శాతం, బీడీలపై 28 శాతం జీఎస్టీ విధించిందని ఆయన తెలిపారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.రాజు మాట్లాడుతూ అదాని, అంబానీలను ప్రపంచ ధనవంతులుగా మార్చిన మోదీ సర్కారు మన బీడీ కార్మికులను బజారుకీడ్చడం దుర్మార్గమన్నారు. ఈ సభలో యూనియన్ జిల్లా నాయకులు వెంకటేష్, రాజేష్, లింగన్న, లక్ష్మి, సుబ్బలక్ష్మి, సాగరబాయి, శాంతబాయి, వనిత కార్మికులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

ముధోల్, ప్రభాతవార్త : ముధోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలకు, వీధి దీపాలకు విద్యుత్ సరఫరాను శనివారం నిలిపివేశారు. ముధోల్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్, సబ్ ఇంజనీర్ పాషా, లైన్ ఇన్స్పెక్టర్ సాయినాథ్, లైన్‌మెన్ హల్దార్ పంచాయతీ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. అదేవిధంగా వీధి దీపాలకు సంబంధించిన విద్యుత్ సైతం నిలిపివేశారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు గాను మొత్తం ఒక కోటి 26 లక్షల విద్యుత్ బకాయిలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. సకాలంలో విద్యుత్ బకాయిలు చెల్లిస్తే విద్యుత్ కనెక్షన్లను తిరిగి పునరుద్ధరిస్తామని వెల్లడించారు. విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో గ్రామపంచాయతీలలో వీధి దీపాలతో పాటు నీటి సరఫరాపై ప్రభావం పడనుంది.

నిర్మల్ వార్త

# ఇంచార్జి డిపిఆర్ఓపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, తప్పుదోవ పట్టించి నకిలీ ధృవపత్రాలతో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన నిర్మల్ జిల్లా ఇంచార్జి డిపిఆర్ఓపై చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో శనివారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ జిల్లా ఇంచార్జి డిపిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న సదరు అధికారిణి వాస్తవానికి బీసీ తెగకు చెందినదైనప్పటికీ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ తప్పుడు ఎస్టీ ధృవపత్రాన్ని పొంది విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ వేతనాన్ని అక్రమంగా పొందుతున్నారని ఆరోపించారు. సదరు ఇంచార్జి డిపిఆర్ఓపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు ధృవపత్రాలు పొంది ఇప్పటికే ఎస్టీ తెగలలో నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ఎదురు చూస్తుంటే , అక్రమంగా ఇతర తెగలకు సంబంధించిన వారు ఉద్యోగాలు పొందడం విచారకరమని ఆవేదన వ్యక్తంచేశారు. సదరు డిపిఆర్ఓపై చర్యలు తీసుకోలేని పక్షంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సాకి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు వెంకగారి నర్సయ్య(సత్యం), జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, సభ్యులు మహేందర్, మధు, రామచందర్, పోతురాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మెన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ నిర్మల్ జిల్లా కమిటి నూతన క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్ శనివారం రోజు ఆవిష్కరించారు. కమిటి సభ్యులు మున్సిపల్ చైర్మెన్‌ను, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాములకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హై మత్, సెక్రటరీ ఎజాస్, జాయింట్ సెక్రటరీ గంగన్న, రమేష్, ముత్యంరెడ్డి, గిరిధర్, హుస్సేన్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం నాగపూర్ తండా సర్పంచ్ జాదవ్ సురేష్ శనివారం రోజు మండలంలోని నాగపూర్ తండా, దేవినగర్ తండాలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ శంకర్ నాయక్, లక్ష్మణ్‌లు కొబ్బరికాయలు కొట్టి నిర్మాణ పనుల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం సీసీ రోడ్ల నిర్మాణాల కోసం పెద్దపీట వేసిందని ఆయన తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికల పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : సోన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ తయారుచేసిన అభ్యాస దీపికలను ప్రధానోపాధ్యాయులు యు.గజ్జారాం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో గణితం, భౌతిక, రసాయన, జీవశాస్త్ర, సాంఘీకశాస్త్ర అభ్యాస దీపికలను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ పనులు త్వరగా పూర్తి చేసి సేవలు అందించేందుకు చర్యలు

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, ప్రభాతవార్త



సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో జరుగుతున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ పి.గౌతమి, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జి.యం. సంజీవరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ శాఖల ద్వారా పొందే సేవలన్నింటిని ఒకే చోట అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల నిర్మాణాలు చేపట్టిందని, ఈ క్రమంలో జిల్లాలో కొనసాగుతున్న విద్యుత్, పైప్‌లైన్, ఇతర భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. భవన సముదాయంలో అన్ని ప్రభుత్వ జిల్లా శాఖల కార్యాలయాలకు గదులు కేటాయించడం జరిగిందని, వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయడం జరిగిందని, భవన ప్రాంగణంలో ఆహ్లాదకర వాతవరణం ఉండేలా మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. సమీకృత కలెక్టరేట్ ద్వారా ప్రలజకు అన్ని ప్రభుత్వ సేవలు వేగవంతంంగా అందుతాయని తెలిపారు. అనంతరం ఇందారం ఎక్స్ రోడ్, శ్రీరాంపూర్-ఆసిఫాబాద్ రహదారి ప్రక్కన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జి.యం సంజీవ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన సహజ వాయువుతో పాటు సమతుల్య వాతావరణం అందించేందుకు ప్రభుత్వం తెలంగాణకు హరితహారం, పల్లె,పట్టణప్రగతి కార్యక్రమాల ద్వారా మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో నాటి మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా రహదారులకు మూడు వరుసలలో మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. నాటిన మొక్కలకు సకాలంలో నీటిని అందించాలని, ట్రీగార్డ్స్ ఏర్పాటు చేసి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రోడ్లు-భవనాల శాఖ ఈఈ. రాము, సంబంధిత అధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు.

# ఈ.వి.ఎం., వి.వి పాట్ల రక్షణకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, ప్రభాతవార్త



జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో రక్షణ కొరకు కేటాయించిన గోదాములో కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో ఈ.వి.ఎం., వి.వి పాట్లను భద్రపరచడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వేణుతో కలిసి గోదామును సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హైదరాబాద్ నుండి ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ద్వారా మంజూరై కంటైనర్ ద్వారా జిల్లాకు వచ్చిన 1వేయి 108 ఓటరు వెరిఫైడ్ వివి పాట్లను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి గోదాములో భద్రపర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోమాస శ్రీనివాస్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### -నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకుల డిమాండ్

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత రాష్ట్ర యువ నాయకులు గోమాస సచిన్, మంచిర్యాల జిల్లా యం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు ఎస్ఆర్ బోస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ జాతీయ సమన్వయ కమిటీ జాతీయ అధ్యక్షులు, నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షలు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి గోమాస శ్రీనివాస్ బుధవారం రోజున బెల్లంపల్లి మండలం గత కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నాయకులను కార్యకర్తలను, తన సన్నిహితులను కలిసి పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించేందుకు, జాతీయ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం కోసం బెల్లంపల్లి మండలంలోని బట్వాన్ పల్లి గ్రామంకు తన వాహనంలో వెళ్తుండుగా బుధవారం బెల్లంపల్లి పట్టణ సమీపంలోని పోచమ్మ గుడి రహదారిపై మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ అనుచరులు దాడికి దిగి ఆయన వాహనాన్ని ధ్వంసం చేశారని ఇలాంటి దాడి రెండోవ సారి అని తెలిపారు. వెంటనే మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం జిల్లా నాయకులు గట్టు బానేష్, గట్టు శివ లింగము, డి.వెంకటేష్, బిసి సంఘం నాయకులు గోవింద్ సింగ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

### -తహసీల్దార్ రాజలింగం, ఎంపీపీ మందపల్లి స్వర్ణలత

హాజీపూర్, ప్రభాతవార్త



తలసేమియా బాధితులను ఆదు కునేందుకు రక్తదానం చేయడానికి అన్ని వర్గాల నుంచి ముందుకు రావడం అభినందనీయమని తహ సీల్దార్ రాజలింగం, ఎంపీపీ మందపల్లి స్వర్ణలత అన్నారు. రాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో హాజీపూర్ రెవెన్యూశాఖ, తహసీల్దార్ రాజలింగం ఆధ్వర్యంలో మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో తలసేమియా బాధితుల కోసం శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరాన్ని తహసిల్దార్ రాజలింగం, ఎంపీడివో మహ్మద్ అబ్దుల్‌హైలతో కలిసి ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్ ప్రారంభించారు. రెవెన్యూ శాఖ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పలువురు రాజకీయ నాయకులు, యువకులు, స్థానికులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఒక్కరు రక్తదానం చేస్తే మరొక్కరికి ప్రాణదానం అవుతుందని అన్నారు. అనంతరం ఎంపీపీ మందపల్లి స్వర్ణలత మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తహసిల్దార్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉదయ్ కిరణ్, డిప్యూటి తహసిల్దార్ హరిత, మండల వ్యవసాయాధికారిణి మార్గం రజిత, మండల వైద్యాధికారులు సరిత, శాంతి రేఖ, రాపల్లి సర్పంచ్ ఆనే మల్లేష్, రెడ్ క్రాస్ సొసైటి జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్ కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాసర్ల రంజిత్ కుమార్, ఎంపీవో శ్రీనివాస్, రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారిణి శ్రీనిక, గిర్దవర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.





మంచిర్యాల వార్త


# గురుకుల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### -హాజరుకానున్న 1208 మంది విద్యార్థులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే గురుకుల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష 26 ఆదివారం జరగనున్నది. ఉమ్మడి ఆదిలాబాద్‌లో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష ఉదయం 10గం॥నుండి మధ్యాహ్నం 1గం॥ వరకు కొనసాగనున్నది. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్‌సిఓ కొప్పుల స్వరూప రాణి తెలిపారు. శనివారం బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులుతో కలిసి ప్రవేశ పరీక్షకు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 618 ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి 590 మంది పరీక్ష రాయనున్నట్లు ఆమె తెలిపారు. కొమురం భీమ్ ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించిన విద్యార్థులు ఆదిలాబాద్ బాలికల సిఓఈ పరీక్షా కేంద్రం కేటాయించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు సంస్థ వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్‌లో పొందుపరిచిన సూచనలను విద్యార్థులు తప్పక పాటించాలని ఆమె సూచించారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో వ్యక్తి, దూడ మృతి

వేమనపల్లి, ప్రభాతవార్త





వేమనపల్లి మండలం వేమ నపల్లి గ్రామంలో విద్యుత్ అధి కారుల నిర్లక్ష్యం వల్ల రెండు ప్రాణులు బలయ్యాయి. వివ రాల్లోకి వెళితె గొండే రాజన్న(53) అనే వ్యక్తి శనివారం ప్రొద్దున ఇంటి దగ్గర నుండి బర్రెలను తీసుకొని చెరువు ధ్గర ఉన్న దొడ్లోకి పంపిద్దామని గిలుకం(ఒక విధమైన తలుపు) తీయగా పై ఉన్న విద్యుత్ తీగ తెగి దొడ్డికి ఉన్న పింఛను తీగ మీద పడి ఉంది. అది తెలియక రోజూలాగే అతను వెళ్లి ముట్టేసరికి విద్యుత్ ఘాతంతో అక్కడే కింద పడి చనిపోయాడు. పక్కన బురద ఉండడం వల్ల అందులోకి వెళ్లిన మూగ జంతువుకు కూడా కరెంట్ తీగ తగిలి చనిపోయింది. ఘటనా స్థలానికి నీల్వాయి పోలీసులు, కోటపల్లి ఎస్ఐ వెంకట్, తహసిల్దార్ రాజుకుమార్, గిర్దావారు లక్ష్మణ్ వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు విద్యనే ప్రధాన ఆయుధం

### -టీఎన్‌ఎంవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్

జన్నారం, ప్రభాతవార్త

ఉజ్వల భవిష్యత్తుకు విద్యనే ప్రధాన ఆయుధం అని టిఎన్‌ఎంవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత అన్నారు. శనివారం రోజున జన్నారం మండలంలోని కవ్వాల్, కలమడుగు ప్రభుత్వ పాఠశాలలో వార్షికోస్థవ పరీక్షల దృశ్య ప్రసాద్ నేత విద్యార్తులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లలతో కూడిన కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ విద్యయే ఉన్నత స్థాయి అభివృద్ధికి ఉజ్వల భవిష్యత్‌కు పునాది అని తెలిపారు. దవతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఆయా పాఠశాలలకు గ్రామాలకు పేరు ప్రక్యతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, జాడి ప్రభాకర్‌లు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎండీ రియజొద్దిన్, పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు రామటెంకి శ్రీనివాస్, నీలం శేఖర్, బోర్లకుంట సాగర్, టిఎన్‌ఎంవిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్ కుమార్, గట్టు ముజ్జన్న, గంధం రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలి

**- జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్**

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మౌళిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం, విద్యాబోధన పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈఎస్‌టీడబ్ల్యూఆర్ఎస్ పీటీసి బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందజేస్తున్న భోజనాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న పరిశుభ్ర వాతావరణం, కలుషిత ఆహారం, దోమల వలన విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, ఇలాంటి అభద్రతా వాతావరణంలో పిల్లలు విద్యను అభ్యసించడం కష్టతరమవుతుందని అన్నారు. పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల మౌళజక వసతులు కల్పించాలని, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరై మాట్లాడారు. బాల్య వివాహాల నియంత్రణ కోసం అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను క్షుణంగా వివరించాలని తెలిపారు. బాల కార్మిక నిరోధక చట్టం ప్రకారం బాలలతో పని చేయించే వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బడి బయట పిల్లఉ, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించి విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా చట్టాలతో పాటు వివిధ రకాల చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టు రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



దళిత జర్నలిస్టు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఈర్ల సతీష్ పిలుపునిచ్చారు. శనివారం కాగజ్ నగర్ పట్టణంలోని ఆర్అం డ్‌బి గెస్ట్‌హౌజ్‌లో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర మహాసభ పోస్టర్లు దళిత జర్నలస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్తుకు ప్రతీ ఒక్కరికి అక్రడిటేషన్ సౌకర్యం కల్పించాలని, దళితబంధు పథకాన్ని విర్తంప చేయాలని, అక్రిడిటేషన్ కమిటిలో స్థానం కల్పించాలని, డబుల్‌బెడ్‌రూంలు మంజూరు చేయాలని, నామినేటెడ్ పదవులు కేటాయించాలని, ప్రతీ జర్నలిస్టుపై ఎలాంటి దాడులు జరగ కుండా రక్షణ కల్పించాలని, నిరుద్యోగ భృతి ఐదు వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. మార్చి 9న గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించే దళిత జర్నలిస్టుల మహాసభకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి రతన్, డోంగ్రి రవీందర్, రేగుల రాజు, జాడి రాజేష్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రతతో పల్లెలు మెరవాలి

**-రాష్ట్ర డిప్యూటీ కమీషనర్ రామారావు**

జైనూర్,ప్రభాతవార్త :



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుంటు పల్లెలు పరిశుభ్రత, పచ్చదనంతో మెరిసేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటి కీషనర్ రామారావు అన్నారు. శనివారం మండలంలోని మార్లవాయి గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి వచ్చిన డిప్యూటీ కమీషనర్‌ను గ్రామస్థులు ఆదివాసి సాంప్రదాయబద్దంగా డోలు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఉన్న హేమాన్‌డార్ఫ్ దంపతుల విగ్రహాలకు డిప్యూటీ కమీషనర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులు సాంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ ఈ సంస్కృతిని రాబోవుతరానికి అందించాలన్నారు. గ్రామంలో నేటికి మొబైల్ నెట్‌వర్క్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సర్పంచ్ కనక ప్రతిభ డిప్యూటీ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సమావేశ అనంతరం డిప్యూటి కమీషనర్ ఆశ్రమ పాఠశాల తరగతి గదులు, వంటగది,తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ కనకరావు, ఎంపీడీఓ ప్రభుదయ, సర్పంచ్ కనక ప్రతిభ, వెంకటేష్, కార్యదర్శి మనోజ్, గ్రామస్థులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



పట్టణంలోని కీమ్స్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సొసైటి, కుమ్రం భీం బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అనిత ఆధ్వర్యంలో ప్రతీ శనివారం నిర్వహించే కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి 42 మంది హ్యాజరు కాగా వారిలో 30 మందికి శస్త్ర చికిత్స అవస రమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులు అధైర్య పడవద్దని వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు నిర్వ హిస్తామని అన్నారు. ప్రతీ శనివారం నిర్వ హించే ఉచిత కంటి వైద్య శిబిరంలో నియోజ కవర్గ ప్రజలు కంటికి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో అప్తమాలజిస్ట్ వసీ, గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు అధ్యాత్మీక మార్గంలో నడవాలి

**-జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి**

జైనూర్,ప్రభాతవార్త :



ప్రతీ ఒక్కరు అధ్యాత్మీక మార్గంలో నడవాలని జిల్లా జడ్పీచైర్‌పర్స న్ కోవలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని పారా గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఆదివాసులైన పర్ధాన్ పురోహిత్‌ల ఆరాద్య దైవం హిరసుక్క ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీచైర్స న్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అధ్యాత్మీక మార్గగంలో నడవాలని అన్నారు. అధ్యాత్మీకతతో మానసికోల్లాసం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు,రాష్ట్ర హజ్ కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, వైస్‌ఎంపిపీ చిర్లె లక్ష్మణ్,సహకార సంఘం చైర్మన్ కొడప హనున్నపటేల్, సర్పంచ్ మెస్రం గోవింద్‌రావు, సిడాం భీంరావు,రాహుల్, రమాకాంత్, ఎంపిటిసి భగవంత్‌రావు, నాయకులు మెస్రం అంబాజీరావు, జాడి రవీందర్, మూడు మండలాల పర్ధాన్ సంఘం నాయకులు కృష్ణ, శేషు, గ్రామస్థులున్నారు.

## వేంపల్లి గ్రామ పంచాయతీని సందర్శించిన డిప్యూటి కమీషనర్

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండలంలోని వేంపల్లి గ్రామ పంచాయతీకి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే. శనివారం రోజున వేంపల్లి గ్రామ పంచాయతీని డిప్యూటీ కమీషనర్ రామారావు సందర్శించారు. ఆయన వెంట ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ మహేందర్, వైస్ ఎంపిపి సత్యనారాయణ, కార్యదర్శి శివాని, సర్పంచ్ లక్ష్మి, తదితరులు ఉన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్



వార్త

## ముగిసిన పదోతరగతి అంతర్గత మార్కుల పరిశీలన

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు కేటాయించే అంతర్గత మార్కుల తనిఖీ ప్రక్రియపై విద్యాశాఖ దృష్టిసారించింది. ఏప్రిల్ మొదటి వారం వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల సామర్థ్యాలను అంచనా చేయడానికి పరిశీలన బృందాలను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఒక్కో బృందంలో ప్రధానోపాధ్యాయుడు, భాషోపాధ్యాయుడు, పాఠ్యాంశ ఉపాధ్యాయుడు ఇలా ముగ్గురిని నియమించగా బృందం సభ్యులు ఈనెల 21 నుండి 25వ తేదీ వరకు తమకు కేటాయించి పాఠశాలలను క్షేత్రస్థాయిలో పర్యటించి పదో తరగతి అంతర్గత మార్కుల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా చివరి రోజు శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని వీఐపీ హైస్కూల్‌లో పరిశీల బృందం సభ్యులు జాడి దేవాజి, శ్రీశైలం, మోహన్ దుర్గం, రికార్డులు పరిశీలించారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేసి అనంతరం వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయన్నుట్లు వారు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దహెగాం,ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని ఇట్యాల గ్రామంలో వశాక పెంటుబాయి ఇటీవల అకస్మాత్తుగా మరణించడంతో విషయం తెలుసుకున్న మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావు వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించి బాధిత కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇట్యాల గ్రామ సర్పంచ్ వశాక మురారి, మండల అధ్యక్షుడు మోర్లె నగేష్, ఆ సంఘం నాయకులు భీంరావు, భీమయ్య, తిరుపతి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించా లని ఎమ్మెల్యే ఆత్రం సక్కు ను ప్రజలు కోరారు. శని వారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిర్పూ ర్(యు) మండలంలోని బండేయేర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి దేవ్‌రావు, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్, గ్రామ నాయకులు కుమ్ర భీంరావు, తదితరులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ బండేయేర్ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల మంజూరు చేయాలని, సీసీ రోడ్లు,సైడ్‌డ్రైన్లు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు.

# రామగుండం బి.థర్మల్ విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోకుండా చూడండి

## - మంత్రి జగదీష్ రెడ్డిని కోరిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం బి.థర్మల్ విద్యుత్ పవర్ స్టేషన్‌లో విద్యుత్ నిలిచిపోకుండా చూడాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డిని ఎమ్మెల్యేకోరుకంటి చందర్ కలిశారు. రామగుండం బి.థర్మల్ విద్యుత్ కేంద్రం పరిస్థితులను మంత్రికి వివరించారు. రామగుండం నియోజక వర్గంలో బొగ్గు, ఆయిల్ ఆధారిత విద్యుత్‌కేంద్రంగా పేరుగాంచిన బి.థర్మల్ పవర్ ప్లాంట్‌కు జనవరి 26 నుంచి బొగ్గు, ఆయిల్ సరఫరాను జెన్‌కో నిలిపివేతతో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. సింగరేణి నుంచి బొగ్గు, ఐఓసిఎల్, వైజాగ్ నుంచి ఆయిల్స్ సరఫరా జరిగేవన్నారు. ఇటీవల బి.థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించినప్పుడు అధికారులు విద్యుత్ ప్లాంట్ తమ దృష్టికి తీసుకు వచ్చారని, బి.థర్మల్ విద్యుత్ ప్లాంట్‌కు ఉత్పత్తి నిలిచిపోకుండా చూడాలని ఎమ్మెల్యే కోరగా, సమస్యపై సానుకూలంగా స్పందించిన మంత్రి జగదీష్



రెడ్డి జెన్‌కో సిఅండ్‌ఎండి ప్రభాకర్ రావుకు ఫోన్ చేసి, బి.థర్మల్ పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలగకుండా బొగ్గు, ఆయిల్ సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# చట్టపరిధిలో సమస్యలు పరిష్కరిస్తూ మన్ననలు పొందేలా పని చేయడం పోలీసుల లక్ష్యం

## - పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ -పెద్దపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిసిపి




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందేలాగా పని చేయడం పోలీసుల ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అన్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొని జాప్యం చేయకుండా పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పాత నేరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చేయాలని అన్నారు. అలాగే రోజూవారి వాహన తనిఖీలు చేస్తూ, నెంబర్ ప్లేట్స్ సరిగ్గా లేని వాహనాల మీద నిఘా పెట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసు సిబ్బంది ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో సిసి కెమరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాన కల్పించాలని సూచించారు. మహిళలపై అఘాయిత్యాలు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతీ ఒక్కరూ ప్రవర్తించాలని అన్నారు. డిసిపి వెంట పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, పెద్దపల్లి సిఐ ఎ.ప్రదీప్ కుమార్, ఎస్ఐ రాజేష్ ఉన్నారు.




# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెగడపల్లి - ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో పెగడపల్లి నుండి మల్యాల బ్లాక్ వరకు రెండు వరుసల రహదారి పనులను ప్రారంభించారు. నర్సింహునిపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పెగడపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రానికి నలు దిక్కుల రెండు వరుసల రహదారుల పనులు పూర్తి చేసామన్నారు. మండల కేంద్రంలో నాలుగు వరులస రహదారి, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు సాగుతున్నయన్నారు. మండల కేంద్రంలో లైబ్రెరీకి పక్క భవణం నిర్మించుకున్నామన్నారు. 50 లక్షలతో ఆలయాల్లో రాజ గోపురం నిర్మాణ పనులు





జరుగుతున్నాయన్నారు. మండలంలో ఆరు పల్లె దవఖానాలు , ధర్మపురి నియోజకవర్గంలో 36 సబ్ సెంటర్లు మంజురయ్యాయన్నారు. మండలానికి బిసి రెసిడెన్షియల్ పాఠశాల మంజూరై 640 మంది పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. 2500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించుకున్నామన్నారు. రైతులకు సాగు నీరు అందిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తుందన్నారు. లబ్ధిదారులకు షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దావ వసంత, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, సింగల్ విండో చైర్మన్లు వోరుగంటి రమణరావు, కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, నర్సింహునిపేట సర్పంచ్ నెరువట్ల బాబుస్వామి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు బొమ్మెన స్వామి, రమణాకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు జిల్లా విధ్యాశాఖ ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థుల కొరకై తయారు చేసిన కరదీపికలు అందజేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహణ సందర్భంగా అందించే స్నాక్స్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... విద్యార్థులు కర దీపికలను చదివి పరీక్షలకు సమాయత్తం కావాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సబ్జెక్టుకు సంబంధించిన విశయాలన్నింటిని అడిగి తెలుసుకున్నారు. మంచి ఫలితాల సాధనలో కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు.మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మన ఊరు-మన బడి పనులు త్వరగా పూర్తి చేయాలి

## - విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## - రాష్ట్ర టిఎస్ఈడబ్ల్యూఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మన ఊరు మన బడి పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర టిఎస్ఇడబ్ల్యూఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్‌లో జగిత్యాల జిల్లాలో జరుగుతున్న ఎమ్ఓఎమ్‌బి కార్యక్రమం యొక్క పనుల పురోభివృద్ధిపై రాష్ట్ర టిఎస్ఈడబ్ల్యూఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి,అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, పంచాయతీ రాజ్ ఇంజినీర్స్,నీటి పారుదల శాఖ ఇంజనీర్స్ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.పనులన్ని వీలైనంత వేగంతో ముందుకు తీసుకుపోవాలని,పాఠశాలల్లో గ్రీనరీ ఏర్పాట్లు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. అంతకుముందు ఉదయం రామన్నపేట ఉన్నత పాఠశాల,ఫోర్ట్ ప్రైమరీ స్కూల్,చందోళి ప్రైమరీ,ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించి సాధ్యమైన తొందరలో పనులను కంప్లీట్ చేసి విద్యార్థులకు అందుబాటులో తేవాలని,నాణ్యతతో కూడిన నిర్మాణాలను చెయ్యాలని ఈజిఎస్ ద్వారా చేపట్టిన పనులన్నీ సాధ్యమైనంతగా అయ్యేటట్లు చూడాలని సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న అడిషన్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పూర్తి అయ్యేలోగా మొదటి దశ పనులు పూర్తి కావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్ఈవోలు, ఈఈ, డివై, ఈఈలు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయంలో దోపిడి ఘటనపై సిఐడి విచారణ చేపట్టాలి

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ఆగంతకులు దోపిడికి పాల్పడిన ఘటనపై సిఐడి చే సమగ్ర విచారణ జరిపించాలని చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మేడిపల్లి సత్యం డిమాండ్ చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండగట్టు ఆలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి భైఠాయించి నిరసన తెలిపారు. సిఎం కేసీఆర్ వచ్చిన వారంలోపే కొండగట్టులో దోపిడి ఘటన జరగడం దురదృష్టకరమని ఘటనకు పలు అనుమానాలు తావిస్తోందని సిఐడి విచారణ జరిపిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు. సుమారు 600 ఏళ్ళ చరిత్ర కలిగిన కొండగట్టు అంజన్న ఆలయంలో ఇంత వరకు ఒక్క చోరీ జరగలేదని, ఈ సంఘటన వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండాలంటే తక్షణమే నిర్లక్ష్యం వహించిన ఆలయ అధికారులు భద్రత సిబ్బంది వైఫల్యం పై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోని ఘటనకు పాల్పడిన దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతేకాకుండా హిందూ మనోభావాలు దెబ్బతినకుండా కొండట్టు అంజన్నకు ఉన్న క్రేజ్‌ని ఎప్పటిలాగే కొనసాగించేందుకు గాను ఆలయంలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు, బందోబస్తు, భక్తులకు వసతులతో పాటు భద్రత చర్యలు తీసుకుని మునుముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల, కొడిమ్యాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

